# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 246 | మంగళవారం 02 -09 -2025 | పేజీలు : 12 | వెల-3




అభివృద్ధి ఎవరిదో..
విధ్వంసం ఎవరిదో చర్చిద్దాం
వైసీపీకి చంద్రబాబు సవాల్..
అదో ఫేక్ పార్టీ అని ధ్వజం
సూపర్‌సిక్స్ పథకాల నుంచి ప్రాజెక్టుల దాకా..
బాబాయ్ హత్య, దళిత డ్రైవర్ శవం డోర్
డెలివరీ కోడికత్తి డ్రామా, గులకరాయి
ఎపిసోడ్ వరకూ
వీటన్నిటిపైనా మాట్లాడదాం సిద్ధమా?
నాడు సిద్ధం సిద్ధం అని ఎగిరిపడ్డారు కదా!
అసెంబ్లీకి రాకుండా తప్పుడు ప్రచారాలా?
వచ్చే ఎన్నికల్లోనూ ఎన్డీఏదే గెలుపు
పులివెందులలో కూడా విజయం సాధిస్తాం
రాజంపేట సభలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన
ములక్కాయలపల్లెలో మహిళకు
రూ.15 వేల దివ్యాంగ పెన్షన్
దోబీఘాట్‌లో రజకులతో మాటామంతీ



2లో

# దమ్ముంటే సభకు రండి

"మీకు ధైర్యం ఉంటే.. చిత్తశుద్ధి ఉంటే.. మీ 11 మంది ఎమ్మెల్యేలూ అసెంబ్లీకి రండి.. పింఛన్లు సహా ఏ అంశంపైనైనా చర్చిద్దాం. నాడు సిద్ధం సిద్ధం అని ఎగిరిపడ్డారు కదా! నేడు సూటిగా అడుగుతున్నా.. అసెంబ్లీకి సిద్ధమా? ఎవరిది సంక్షోభ పాలనో? ఎవరిది సంక్షేమ రాజ్యమో తేల్చేద్దాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి సవాల్ విసిరారు. ఎవరిది విధ్వంసమో ఎవరిది అభివ ృద్ధి పాలనో. శాసనసభ సాక్షిగా తేల్చేద్దామన్నారు. సూపర్ సిక్స్ పథకాల నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకూ, పెట్టుబడుల నుంచి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల వరకూ, బాబాయ్ హత్య నుంచి దళిత డ్రైవర్ శవం డోర్ డెలివరీ దాకా, కోడికత్తి డ్రామా నుంచి గులకరాయి ఎపిసోడ్ వరకు చర్చిద్దామని సవాల్ చేశారు.

## అన్నమయ్య... ఇక అంతేనయ్య!:



గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి సర్కారుపై షర్మిల ఫైర్
అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లయినా పట్టించుకోలేదని విమర్శలు
జగన్ రూ.800 కోట్లతో, చంద్రబాబు రూ.340 కోట్లతో హామీలిచ్చి మోసం చేశారని ఆరోపణ 2లో

## రాష్ట్రానికి టోక్యో వర్సిటీ బృందం



ప్రపంచ ప్రఖ్యాత టోక్యో యూనివర్సిటీని రాష్ట్రానికి తెచ్చే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సోమవారం ఆ విశ్వవిద్యాలయం బృందం విజయవాడ వచ్చింది. భారత్‌లో క్యాంపస్ ఏర్పాటుకు ప్రయత్నాలు.. నేడు అమరావతికి 2లో





ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు
గ్రామం యూనిట్‌గా వార్డుల వారీగా ఓటర్ల జాబితా
నేడు తుది జాబితా ప్రకటన- 90 శాతం ఏర్పాట్లు పూర్తి
బ్యాలెట్ బాక్సులు సిద్ధం- పోలింగ్ సిబ్బంది నియామకం
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖరారుతో ఉత్సాహం

పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండడంతో జిల్లా యంత్రాంగాలు ఏ ర్పాట్లలో తలమునకలై ఉన్నాయి. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల ఆమోదం కూడా పొందడంతో ఏ క్షణాన్నయినా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ లోగా ఏర్పాట్లు పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల గు ర్తింపు, రూట్ మ్యాపులు సిద్ధం చేయ డం, సిబ్బంది నియామకం, వారికి శిక్షణ ఇవ్వడం తదితర ఏర్పాట్లు 90శాతం వ రకు పూర్తయ్యాయి. ఇక మిగిలింది తుది ఓటర్ల జాబితా, 2లో

## అధ్యాపకుల్లో గుబులు

పెర్ఫార్మెన్స్ పేరుతో తొలగించేందుకు కుట్ర
ఆర్‌యూలో రెండు రోజులుగా సాగిన రివ్యూ
న్యాయస్థానాన్ని ఆశ్రయించిన అధ్యాపకులు 2లో



ఆయా యూనివర్సిటీల్లో పనిచేస్తున్న తాత్కాలిక అధ్యాపకుల గుండెల్లో గుబులు మొదలైంది. పెరార్మేన్స్ పేరుతో తొలగించేందుకు కుట్ర జరుగుతోందని పలువురు ఆందోళన చెందుతున్నారు. రాయలసీమ యూనివర్సిటీలో జరిగిన రివ్యూకు కొందరు హాజరయ్యారు. మరి కొందరు అధ్యాపకులు కోర్టును ఆశ్రయించి రివ్యూకు హాజరు కాకపోవడం

## నేడు విశాఖలో ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ సదస్సు

హాజరుకానున్న సీఎం చంద్రబాబు 2లో



APPSC

## త్వరలో 20 ఉద్యోగ నోటిఫికేషన్లు

వివిధ శాఖల్లో 80 పోస్టుల భర్తీ
'ఫారెస్ట్' పరీక్షల్లో 3 తప్పులకు ఒక మైనస్ మార్కు
వ్యక్తిగత వివరాలు తప్పుగా రాసినా వైటనర్ వాడినా పేపర్లు ఇన్‌వాలిడ్
స్పోర్ట్స్ జాబితాలు వచ్చాక గ్రూప్-1, 2 ఫలితాలు
ఏపీపీఎస్సీ కార్యదర్శి పి.రాజాబాబు 2లో

ఆధార్ యూజర్ ఏజెన్సీగా రెవెన్యూ శాఖ
భూమి రికార్డుల నిర్వహణ, అనుసంధానం కోసం కేంద్రం ఎంపిక
నోటిఫికేషన్ జారీచేసిన రాష్ట్రప్రభుత్వం
అథెంటికేషన్ కోసం ప్రైవేటు ఏజెన్సీల చుట్టూ ఇక తిరగక్కర్లేదు 2లో





## రైతుకు తప్పనున్న తిప్పలు





- కిటకిటలాడుతున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటున్న వైద్యులు 2లో

# దమ్ముంటే సభకు రండి

సభకు రాకుండా.. ఫేక్ మీడియాతో తప్పుడు ప్రచారాలు చేస్తామంటే మాత్రం కుదరదన్నారు. 'పేదలకు సేవ' కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఆయన పర్యటించారు. తొలుత ములక్కాయలపల్లె వెళ్లి అనారోగ్యంతో 14 ఏళ్లుగా మంచంపైనే జీవనం సాగిస్తున్న మహిళకు రూ.15 వేలు వికలాంగ పింఛను అందజేశారు. తర్వాత బోయనపల్లెలో రజకులతో మాట్లాడారు. అనంతరం తాళ్లపాకలో ఏర్పాటుచేసిన ప్రజావేదికలో మాట్లాడారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముచ్చటించారు. కార్యకర్తల సమావేశంలో, తర్వాత బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఒక ఫేక్ పార్టీ ఉందని.. అవినీతితో పేపర్, టీవీ పెట్టుకుని అన్నీ తప్పులే రాస్తున్నారని మండిపడ్డారు. 'పోలవరం మేం కడితే దానిని కూలుస్తారు.. ప్రజా రాజధాని అమరావతి ఉండాలని మనం ఆకాంక్షిస్తే అమరావతిని ఎడారి చేశారు.. మనం రోడ్లు వేస్తే.. రోడ్లన్నీ గుంతలు పెట్టారు.. అలాంటి పార్టీకి నేను సవాల్ విసురుతున్నా.. అసెంబ్లీకి రండి.. అసెంబ్లీలో చర్చిద్దాం.. అసెంబ్లీలో సమాధానం చెప్పే ధైర్యం సత్తా మాకుంది. మీరు చేసిన తప్పుడు పనులు.. ఫేక్ మీడియాలో రాసే తప్పుడు కథనాలకు మేం సమాధానం చెప్పాలా..' అని నిలదీశారు. రానున్న ఎన్నికల్లోనూ ఎన్డీఏ ప్రభుత్వమే ఏర్పడుతుందని చెప్పారు. పులివెందులలో కూడా కూటమి గెలుస్తుందన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**అప్పు చేసి బాగుపడిన వాళ్లు ఎవరైనా ఉన్నారా?** గత ప్రభుత్వం అప్పులు చేసి ప్రజలను మోసం చేసింది. ఎక్కడైనా అప్పులు చేసిన కుటుంబం బాగుపడిందా? అందుకే ఆదాయాన్ని పెంచి.. అభివ ృద్ధి చేసి అందులో పేదవాడిని ఆదుకుంటున్నాను. గతంలో హైదరాబాద్‌లో నేను ఐటీ అంటే అందరూ ఎగతాళి చేశారు. ఈ రోజు చూస్తే నేను ప్రారంభించిన ఐటీ ప్రపంచంలో తెలుగువారికి గుర్తింపు తెస్తోంది.. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా అక్కడ తెలుగులో మాట్లాడితే వంద మంది చేరతారు. తెలుగు మాట్లాడే వారు అన్ని దేశాలకూ వెళ్తున్నారు. 30 ఏళ్లలో హైదరాబాద్ విశ్వనగరంగా తయారైంది.

**భయం నుంచి స్వేచ్ఛ..** 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాల్లోనూ విధ్వంసం జరిగింది. ప్రజలు భయం భయంగా బతికారు. ఐదేళ్లూ వారి ముఖాల్లో నవ్వులు లేవు. ఏమీ మాట్లాడలేని పరిస్థితి. ఈ తరుణంలో నేను, పవన్ కల్యాణ్ కలిసి పోటీ చేయాలనుకున్నాం. బీజేపీ కూడా ముందుకు వచ్చింది. ముగ్గురం 94 శాతం స్ట్రైక్ రేట్‌తో.. ఎప్పుడూ లేనంత మెజారిటీతో గెలిచాం ప్రజలకు స్వేఛ్ఛ వచ్చింది. భయం లేకుండా మాట్లాడగలుగుతున్నారు. ఎమ్మెల్యేలు తప్పుచేసినా నిలదీయగలుగుతున్నారు. ఇదీ మేం కల్పించిన స్వేఛ్ఛ. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలే తిప్పికొట్టాలి. మంచి ప్రభుత్వానికి అండగా నిలబడాలి. గత ఏడాది విజయం మన సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతోంది. ప్రధాని మోదీ దేశాభివ ృద్ధికి అనేక సంస్కరణలకు నాంది పలికారు. నేను మొదటి నుంచీ సంస్కరణలు అమలు చేశాను. దేశం అభివ ృద్ధి కావాలి.. మనం కూడా దేశంలో ఒక భాగం. టీడీపీ ఎప్పుడూ ప్రజల కోసమే అధికారాన్ని ఉపయోగిస్తుంది. ఆ రోజుల్లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. నేను సీఎం అయ్యాక.. నాడు యునైటెడ్ ఫ్రంట్, నేడు ఎన్డీఏలో భాగస్వామిగా ఉంటూ రాష్ట్ర అభివ ృద్ధికి పాటుపడుతున్నాను.

**జీవితానికి ఇంకేం కావాలి..?** గతంలో బావులు, వాగులు, వంకలు వద్దకు రజకులు వెళ్లి దుస్తులు ఉతికి తీసుకొచ్చేవారు. వారి కష్టాలను చూసి.. ఊళ్ల మధ్యలో దోభీ ఘాట్లను కట్టి బోర్లు వేయించాం. ఇప్పుడు దోభీఘాట్లలో వ ృద్ధ రజకులు నన్ను చూసి 20 ఏళ్ల క్రితం మీరే కట్టించారు సార్ అని చెబితే నాకెంతో ఆనందంగా ఉంది. ఒకచోట రజకుడు.. ఇస్త్రీ పెట్టె మీరే ఇచ్చారు సార్ అని చెప్పడం చూస్తే.. జీవితంలో ఇంకేం కావాలని అనిపించింది. టీడీపీ, ఎన్డీఏ బీసీలకు అన్ని విధాలా న్యాయం చేస్తున్నాయి. సమైక్య రాష్ట్రంలో ఆదరణ-1, ఆదరణ-2 పథకాలు ప్రవేశపెట్టాను.

**రాబోయే రోజుల్లో సంజీవని ప్రాజెక్టు**

ఆరోగ్య, ఆనంద సమాజం కోసం ప్రయత్నిస్తున్నాను. దీనిని ద ృష్టిలో ఉంచుకుని రాబోయే రోజుల్లో సంజీవని అనే ప్రాజెక్టు తీసుకొస్తున్నాను. ఇది వినూత్నమైన ప్రాజెక్టు. టెక్నాలజీ సాయంతో విజయవంతమవుతుంది. పేదవాడి ఆరోగ్యం కాపాడే విధంగా.. ఏ మందు అవసరమో ఆ మందు తీసుకొస్తాం. ఎక్కువ బియ్యం తినడం వల్ల కార్బోహైడ్రేట్స్ పెరిగి బీపీ, షుగర్ వస్తున్నాయి. భవిష్యత్‌లో రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడానికి సంజీవని ఎంతో ఉపయోగపడుతుంది. అంతకుముందు మధ్యాహ్నం 12.20 గంటలకు హెలికాప్టర్లో రాజంపేటలోని హెలిప్యాడ్ వద్ద సీఎం దిగారు. జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అరవ శ్రీ?ధర్, షాజహాన్‌బాషా తదితరులు స్వాగతం పలికారు.

**14 ఏళ్లుగా మంచంలోనే..!** రాజంపేట మండలం ములక్కాయలపల్లెలో సుమారు 14 ఏళ్లుగా మంచంలోనే జీవనం సాగిస్తున్న యడబల్లి సుమిత్రమ్మ(54)కు ముఖ్యమంత్రి స్వయంగా రూ.15 వేలు దివ్యాంగ పింఛనుగా అందజేశారు. ఆమె అనారోగ్య సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆమె భర్త వెంకటేశ్వర్‌రాజుతో మాట్లాడారు. తాను ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నానని.. భార్య అనారోగ్యంపాలై మంచానికే పరిమితమవడంతో అష్టకష్టాలు పడుతున్నామని రాజు చెప్పాడు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. అనంతరం బోయనపల్లె గ్రామంలో దోభీఘాట్‌కు చేరుకుని రజకులతో మాట్లాడారు. టి.ఆదిలక్ష్మి, బి.లక్ష్మీదేవి, టి.లక్ష్మీదేవి, హరిప్రసాద్, జయరాం, నరసింహులు, పెంచలయ్య, సంటయ్య తదితరులతో ఆప్యాయంగా మాట్లాడారు. వ ృత్తి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బోయనపల్లె ప్రజలు ఆయనకు మంగళ హారతులు పడుతూ నీరాజనాలు పలికారు.

# పంచాయతీ పోరుకు సై

రిజర్వేషన్ల ఖరా రు. ఓటర్ల జాబితాల సవరణకు సంబంధించిన షెడ్యూల్ ఇటీవలే విడుదలైంది. ఆ మేరకు జాబితాలు సిద్ధం అయ్యా యి. ఓటర్ల తుది జాబితాను మంగళవారం ప్రచురిస్తారు. దీనితో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు ఎంతమంది అనేది తేటతెల్లం కానున్నది.

**పంచాయతీల స్వరూపం** ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,708 గ్రామ పంచాయతీలు, 15,006 వార్డులు, 15,006 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 317 పంచాయతీలు, 2,754 వార్డులు, 2,754 పోలింగ్ కేంద్రాలు, హనుమకొండ జిల్లాలో 210 పంచాయతీలు, 1,986 వార్డులు, 1,986 పోలింగ్ కేంద్రాలు, జనగామ జిల్లాలో 280 పంచాయతీలు, 2,534 వార్డులు, 2,534 పోలింగ్ కేంద్రాలు, మహబూబాబాద్ జిల్లాలో 482 పంచాయతీలు, 4,110 వార్డులు, 4,110 పోలింగ్ కేంద్రాలు, ములుగు జిల్లాలో 171 పంచాయతీలు, 1,520 వార్డులు, 1,535 పోలింగ్ కేంద్రాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 248 పంచాయతీలు, 2,101 వార్డులు, 2,102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

**సిద్ధమైన ఓటర్ల జాబితాలు** పంచాయతీ ఎన్నికల కోసం కొత్త ఓటర్ల జాబితా రూపుదిద్దుకుంటోంది. కార్యదర్శులు పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలను పోర్టల్‌లో నమోదు ప్రక్రియ ఆగస్టు 10వ తేదీతో ముగిసింది. ఎన్నికల సంఘం ఆదేశానుసారం గ్రామం యూనిట్‌గా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను మళ్లీ తయారు చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా రూపొందించి ఎంపీడీవోల లాగిన్ ద్వారా టీపోల్ పోర్టల్‌లో నమోదు చేశారు. అయితే పంచాయతీలు వార్డుల సంఖ్య పెరగడం లేదా కొన్ని చోట్ల తగ్గడం జరిగిన నేపథ్యంలో మళ్లీ ఓట్లర్ల జాబితాను సిద్ధం చేయాల్సి వచ్చింది. ఈ మేరకు తాజాగా ఓటర్ల సవరణను చేపట్టారు. ఎన్నికల సంఘం ఇటీవలే సవరణకు షెడ్యూల్ జారీ చేసింది. దీని ప్రకారం మండల, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆగస్టు 28న గ్రామ పంచాయతీల వారీగా ఫొటో ఎలక్టోరల్ ముసాయిదా జాబితాను తయారు చేశారు. 29వ తేదీన ఈ ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను తెలుసుకునేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారులు జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. 30వ తేదీన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల స్థాయిలో ఎంపీడీవోలు నిర్వహించారు. ఆగస్టు 28 నుంచి 30వ తేదీ వరకు గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వార్డులవారీగా తయారు చేసిన ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలను స్వీకరించారు. 31న వచ్చిన అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి పరిష్కరించారు. ఈనెల 2వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రచురిస్తారు.

**వార్డుల వారీగా విభజన** గతంలో అనుబంధ గ్రామాలుగా ఉన్న పంచాయతీలు నేడు ప్రత్యేక పంచాయతీలుగా ఆవిరేవించాయి. అందుకే పంచాయతీ కార్యదర్శులు ముందుగా పంచాయతీల వారీగా ఓటర్లను పోర్టల్‌లో నమోదు చేశారు. ఆ తర్వాత రెండో దశలో పంచాయతీలకు వచ్చిన ఓటర్లతో వార్డుల వారీగా విభజించారు.. ఈ ప్రక్రియలో ఒక కుటుంబ సభ్యుల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. కొత్త జాబితాలో మ ృతుల పేర్లను తొలగించడంతో పాటు కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నవారి పేర్లను చేర్చారు. ప్రస్తుత ప్రక్రియ కారణంగా ఓటర్ల వరుస సంఖ్యలో కొన్ని మార్పులు చేసుకునే అవకాశం ఉంది. కొత్తగా నమోదైన ఓటర్లను ఎక్కడ చేర్చాలనే దానిపై తుది నిర?యం తీసుకున్నారు. సాధ్యమైనంత వరకు వారు నివసిస్తున్న వార్డులో ఓటు ఉండేలా చూశారు. ఆ వార్డుకు ఓటర్ల సంఖ్య పరిమితి మించితే ఇతర ప్రాంతానికి మార్చారు. ఒక్కో వార్డుకు 300 మందిలోపు ఓటర్లు ఉండేలా విభజన ప్రక్రియను చేపట్టారు. ఆ మేరకు ఓటర్ల జాబితాల్లో వారి పేర్లను స్థానికతను బట్టి చేర్చారు. తుది ఓటర్ల జాబితా నాటికి ఎంత మంది పెరిగేది ఈనెల 2న ప్రచురించే తుది ఓటర్ల జాబితాను బట్టి తెలుస్తుంది. గతంలో కన్నా ఈ సారి ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

**పోలింగ్ కేంద్రాలు** ఉమ్మడి జిల్లాలో పంచాయతీల సంఖ్య, వార్డు స్థానాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. దీనితో పోలింగ్ కేంద్రాల సంఖ్యలో కూడా హెచ్చు తగ్గులు ఉండనున్నాయి. ములుగు జిల్లాలో ఇది వరకు 174 పంచాయతీలు ఉండేవి. వీటిలో మూడు కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీ పరిధిలోకి రావడంతో వీటి సంఖ్య 171కి తగ్గింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇది వరకు 241 పంచాయతీలు ఉండేవి. ఏడు అదనంగా వచ్చి చేరడంతో వీటి 248కి పెరిగింది. జనగామ జిల్లాలో గత ఏడాది రెండు కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. స్టేషన్‌ఘపూర్ మున్సిపాలిటీ కావడంతో మూడు గ్రామపంచాయతీలు ఇందులో విలీనం అయ్యాయి. జిల్లాలో ప్రస్తుతం 280 జీపీలు ఉన్నాయి.

**శిక్షణ** ఎన్నికల నిర్వహణకు ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, పీవోల నియామక ప్రక్రియ పూర్తయింది. వీరితో పాటు బీఎల్‌వోలకు శిక్షణ ఇవ్వడం కూడా పూర్తయింది. వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులకు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిర్వహించాల్సిన విధులను కేటాయించారు. ఫారిన్ సర్వీసపై ఇతర ప్రభుత్వశాఖల్లోకి డిప్యూటేషన్‌పై వెళ్లిన పంచాయతీరాజ్ అధికారులు, సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు గాను పక్షం రోజుల కిందట తిరిగి మాత ృశాఖకు బదిలీ చేశారు. పోలింగ్‌కు అవసరమైన సామగ్రి జిల్లా పంచాయతీ కార్యాలయాలకు ఇది వరకే చేరింది. బ్యాలెట్ బాక్సుల కొరత లేకుండా చూడడానికి ముందస్తు ఏర్పాట్లలో భాగంగా పక్క రాష్ట్రాల నుంచి బాక్సులు తెప్పిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల ఎంపిక ఇప్పటికే పూర్తయింది. ఇక ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులకు కేటాయించే గుర్తులు కూడా సిద్ధమైనట్టు సమాచారం. సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులను ఆమోదించినరట్లుగా తెలుస్తోంది. దాదాపు అవే గుర్తులు ఖరారయ్యే అవకాశం ఉంది.

**రిజర్వేషన్ల సందడి** పంచాయతీ ఎన్నికల్లో ప్రస్తుతం ఎన్నికల రిజర్వేషన్లే హాట్‌టాపిక్‌గా మారింది. సామాజికవర్గాల వారీగా ఆశావహులు పోటీకి సిద్ధమవుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు అనుకూలించకుంటే స్థానిక ఎన్నికల వైపు గురిపెడుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో సగం దాకా మహిళా రిజర్వేషన్లు ఉండడంపైనా తర్జనభర్జన పడుతున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆయా గ్రామాల్లో సామాజిక వర్గాల జనాభా శాతం, మహిళల సంఖ్యతో పాటు గతంలో వరుసగా మూడు సార్లు వచ్చిన రిజర్వేషన్లను కూడా పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

## ప్రబలుతున్న జ్వరాలు

వాతావరణ మార్పులు, పరిసరాల పరిశుభ్రత లోపించడం వల్ల విషజ్వరాలు ప్రబలుతున్నాయి. వారం రోజులుగా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. నివాస ప్రాంతాల్లో నీరు నిలిచింది.దోమలు విపరీతంగా పెరిగాయి. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఇప్పటికే ఇంటింటి జ్వర సర్వే నిర్వహిస్తున్నది. ఇంట్లో ఎవరైనా జ్వరంతో బాదపడుతుంటే వారి నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్నారు. జ్వరం మరీ ఎక్కువగా ఉంటే వారిని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లాలని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తున్నారు. వారి సర్వేలో ఎవరైనా విషజ్వరాలతో బాదపడుతున్నట్లు గుర్తిస్తే సంబందిత విభాగం వైద్యులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకొని, ఇతరులు దాని బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. ఆ కుటుంబానికి తగిన వైద్య సేవలు అందించడంతోపాటు తగిన సూచనలు చేస్తారు.

**పెరుగుతున్న ఓపీ సంఖ్య...** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొద్ది రోజులుగా ఔట్ పేషంట్ల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ జ్వరాల బాధితుల సంఖ్య పెరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో ఓపీ సంఖ్య రోజుకు వెయ్యికి పైగా ఉండేదని, ప్రస్తుతం రోజుకు 1,300 వరకు పెరిగిందని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ నవీన తెలిపారు.

**జ్వరంతోపాటు కండరాల నొప్పులు...** డెంగ్యూ, చికున్ గున్యా వంటి విషజ్వరాలే కాకుండా వైరల్ ఫీవర్‌కు కండరాల నొప్పులు, గొంతులో నొప్పి, జలుబు, తలనొప్పితో బాధపడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. సకాలంలో డాక్టర్‌ను సంప్రదిస్తే త్వరగా నయం చేయవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

**ఈ జ్వరాలు ఎక్కువగా వచ్చే అవకాశం....** ప్రస్తుతం వైరల్ ఫీవర్‌తోపాటు డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని డాక్టర్లు తెలియజేస్తున్నారు. చిగున్ గున్యా కేసులు నమోదు కానప్పటికి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.

**తగిన జాగ్రత్తలు తీసుకోవాలి..** వర్షాకాలంలో వ్యాదులు ప్రబలుతుంటాయి. తగిన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఇంటితోపాటు పరిసరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచకోవాలని సూచిస్తున్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో పాత టైర్లు, పగిలిన గాజు వస్తువులు, పెంకులు, పాత కుండలు, విరిగిన ప్లాస్టిక్ వస్తువులు, డ్రమ్ములు, నీటి తొట్టెల్లో నీరు నిలువకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సూచిస్తున్నారు. మనం తీసుకునే ఆహారం పరిశుభ్రంగా ఎప్పటికప్పుడు వేడిగా ఉండేలా చూసుకోవాలని, రోడ్లపై, డ్రైనేజీల ప్రక్కన అమ్మే ఆహార పదార్థాలను తీసుకోకూడదని సూచిస్తున్నారు.

## రైతుకు తప్పనున్న తిప్పలు

భూ వ్యవహారాలకు సంబంధించిన ఆధార్ సేవల నిర్ధారణకు వినియోగదారుల సేవల సంస్థ (యూజర్ ఏజెన్సీ)గా రాష్ట్ర రెవెన్యూ శాఖ ఎంపికైంది. ఈ మేరకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ(యూఐఏ), కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ రాష్ట్రప్రభుత్వానికి సమాచారం ఇచ్చాయి. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖను భూముల సంబంధిత వ్యవహారాల్లో ఆధార్ యూజర్ ఏజెన్సీగా ఎంపిక చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు (జీవోలు 309, 310) జారీ చేసింది.

## అన్నమయ్య... ఇక అంతేనయ్య!:

అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం విషయంలో గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండూ ఘోరంగా విఫలమయ్యాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు గడిచినా, 39 మందిని బలిగొన్న ఆ ఘోర విపత్తు బాధితుల జీవితాలు ఇంకా కన్నీళ్లలోనే మగ్గుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు 'అనాథ ప్రాజెక్టు'గా మారిపోయిందని ఆమె అన్నారు. "అన్నమయ్య..ఇక అంతేనయ్య. ప్రాజెక్ట్ కొట్టుకు పోయి 5 ఏళ్లు దాటినా పునర్ నిర్మాణానికి దిక్కులేదు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదు. 5 ఊళ్లు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇచ్చింది లేదు. సర్వం కోల్పోయిన నిరాశ్రయులను నేటికి ఆదుకున్నది లేదు. గత ముఖ్యమంత్రి జగన్ గారు రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావిడి చేయడం తప్ప ప్రాజెక్ట్ ను కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో 3 ఏళ్లు గడిపారే తప్ప... తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగాలు దక్కలేదు. ఇసుక మాఫియాతో ప్రాజెక్టుకు గండి పడితే అసెంబ్లీ వేదికగా హై లెవెల్ కమిటీలనీ, దర్యాప్తు కొనసాగిస్తామని కాలయాపన తప్ప జగన్ గారు ఉద్ధరించింది శూన్యం. అధికారంలో వచ్చిన ఏడాదిలో ప్రాజెక్ట్ కడతామని చెప్పి చంద్రబాబు గారు చేస్తుంది కూడా మోసమే. రాజంపేటకు రెండుసార్లు వచ్చిపోయారు కానీ, ప్రాజెక్ట్ పనులకు మోక్షం లేదు. రూ.340 కోట్లతో మరమ్మతులు అని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదు. డ్యామ్ నిర్మాణం కోసం సర్వేల పేరుతో బాబు గారు సైతం కాలయాపన చేస్తున్నారు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్ట్ నిర్మాణంపై దిశా - నిర్దేశం లేకపోవడం శోచనీయం. కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమిప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అన్నమయ్య కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి. గత 5 ఏళ్లుగా నీటి నిల్వ లేక 30 వేల ఎకరాలకు సాగునీరు పారడం లేదు. లక్షమందికి త్రాగునీరు అందడం లేదు. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి అన్నమయ్య ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలని, డ్యామ్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు హామీల మేరకు పూర్తి స్థాయి జరగాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## రాష్టానికి టోక్యో వర్సిటీ బ ృందం

ప్రపంచ ప్రఖ్యాత టోక్యో యూనివర్సిటీని రాష్ట్రానికి తెచ్చే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సోమవారం ఆ విశ్వవిద్యాలయం బ ృందం విజయవాడ వచ్చింది. ఉన్నత విద్య, ఐటీ, సీఆర్‌డీఏ శాఖల అధికారులు వారితో ప్రాథమికంగా చర్చించారు. తమ అవసరాలను బ ృందం స్థానిక అధికారులకు వివరించింది. అమరావతిలో ఉన్న అవకాశాలను రాష్ట్ర అధికారులు ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. మంగళవారం అమరావతిలో ఆ బ ృందానికి భూమిని చూపించనున్నారు. ఇక్కడ కల్పించబోయే మౌలిక సదుపాయాలను అధికారులు వివరిస్తారు. అనంతరం సీఎం చంద్రబాబుతో ఆ బ ృందం భేటీ అవుతుంది. ఈ చర్చల ఆధారంగా క్యాంపస్ ఏర్పాటుపై నిర?యం తీసుకుంటారు. అయితే ఈ వర్సిటీ ప్రాంగణాన్ని ఎలాగైనా రాష్ట్రానికి తీసుకురావాలని అధికారులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. టోక్యో వర్సిటీకి జపాన్‌లో తప్ప ప్రపంచంలో ఎక్కడా క్యాంప్‌సలు లేవు. మొదటిసారి ఇతర దేశాల్లో ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ఆ దేశం నిర?యించింది. అందులో భాగంగా భారత్‌లో వర్సిటీ బ ృందాలు పర్యటిస్తున్నాయి. మన దేశంలో అమరావతి, చెన్నై నగరాలను, గుజరాత్ రాష్ట్రాన్ని పరిశీలిస్తున్నారు. మన దేశంలోని యూనివర్సిటీల తరహాలో ఎక్కువ భూములు కూడా అవసరం లేదని టోక్యో వర్సిటీ ప్రతినిధులు చెప్పినట్లు తెలిసింది. 50 ఎకరాల్లో క్యాంపస్ ఏర్పాటు చేస్తామనే ప్రతిపాదన పెట్టారని సమాచారం. కాగా టోక్యో విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయిలో 25వ ర్యాంకులో కొనసాగుతోంది. టోక్యో వర్సిటీ క్యాంపస్ రాష్ట్రానికి వస్తే అది సువరా?వకాశమే అవుతుంది.

## అధ్యాపకుల్లో గుబులు

చర్చకు దారితీసింది. ఇటీవల ఎస్వీయూ(శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ)లో ఫెర్ఫామెన్ ్స ఇంటర్వ్యూలు నిర్వహించి 43 మంది అధ్యాపకులను తొలగించిన విషయం ఇక్కడి అధ్యాపకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. గతనెల 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన పెరార్మేన్స్ తీరుపై అధ్యాపకులు తమను తొలగిస్తారా అంటూ చర్చించుకుంటున్నారు. న్యాయ స్థానాన్ని ఆశ్రయించిన ఉద్యోగులపైన ఉన్నతాధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నట్లు తెలిసింది. వారిపై తప్పులు వెతుకుతు న్నారని విద్యార్థి సంఘాల నాయకులు వాపోతున్నారు.

**ఎస్వీయూ, ఆర్‌యూలో మాత్రమే..** రాష్ట్రంలో ఏ యూనివర్సిటీ పెరార్మేన్స్ రివ్యూ ఇంటర్వ్యూలను నిర్వహించడం లేదు. ఎస్వీయూ, రాయలసీమ యూనివర్సిటీ (ఆర్‌యూ)లు మాత్రమే ఎందుకు నిర్వహిస్తున్నా యని ఉద్యోగులు మండి పడుతున్నారు. గత ప్రభుత్వంలో అధికారుల వేదింపులతో కొంత మంది కాంట్రాక్టు అధ్యాప కులు విసిగిపోయారని, కూటమి ప్రభుత్వం వస్తే తమకు మంచి జరుగుతుందని టీడీపీ ప్రభుత్వానికి ఓటేస్తే కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఉద్యోగులు వాపోతున్నారు.

**మంత్రి నారా లోకేశ్‌ను కలిసేందుకు..** పెరార్మేన్స్ రివ్యూ పైన కొంతమంది తాత్కాలిక ఉద్యోగులు త్వరలో మంత్రి నారా లోకేశ్‌ను కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. యూనివర్సిటీలో వైసీపీ భావజాలం ఉన్న ఉద్యోగులకే న్యాయం జరుగుతుందని, టీడీపీ భావజాలం ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని మరి కొందరు మండి పడుతున్నారు. . కూటమి ప్రభుత్వమే తమకు న్యాయంచేయాలని పలువురు అధ్యాపకులు వేడుకుంటున్నారు.

**పెరార్మేన్స్ రివ్యూలు నిర్వహించం** ఉర్దూ యూనివర్సిటీలో పెరార్మేన్స్ రివ్యూలు నిర్వహించం. 14 మంది తాత్కాలిక అధ్యాపకులు ఏడేళ్లుగా పనిచేస్తున్నారు. పెరా ేమెన్స్ రివ్యూ చేసి వాళ్ల జీవితాలను ఇబ్బంది పెట్టదలచుకోలేదు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంతో ఈ ఏడాది అడ్మిషన్లు పెరిగాయి. ఉత్తమ ఫలితాలు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో ఉర్దూ యూనివర్సిటీకి మంచి భవిష్యత్తు ఉంది. డాక్టర్ పీఎస్ షావలి ఖాన్, వీసీ, ఉర్దూ యూనివర్సిటీ, కర్నూలు

**ఎవర్ని తొలగించే ఆలోచనే లేదు** పెరామేన్స్ రివ్యూ ప్రతి ఏటా నిర్వహిస్తాం. ఏ అధ్యాపకుడిని తొలగించాలనే ఆలోచన మాకు లేదు. ఈరివ్యూతో అధ్యాపకుడు తన బోధన తీరును మరింత మెరుగు పరచుకునేందుకు అవకాశం ఉంటుంది.

## త్వరలో 20 ఉద్యోగ నోటిఫికేషన్లు

వివిధ శాఖల్లో ఖాళీల భర్తీకి త్వరలో 20 నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. వీటిద్వారా సుమారు 80 పోస్టులు భర్తీ చేస్తామని ఏపీపీఎస్సీ కార్యదర్శి పి.రాజాబాబు వెల్లడించారు. ఈ నెలాఖరుకే ఈ నోటిఫికేషన్లు జారీ అవుతాయని తెలిపారు. సోమవారం విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో.. అటవీ శాఖలో ఉద్యోగ నోటిఫికేషన్ల స్క్రీనింగ్ పరీక్షలపై ఆయన విలేకరులతో మాట్లాడారు. అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులు 691, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 100 భర్తీకి ఇటీవల నోటిఫికేషన్లు జారీ చేశామన్నారు. ఈ నెల 7న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతాయని, ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 287 కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. అభ్యర్థులు ఓఎంఆర్ షీట్లపై వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయాలన్నారు. ఒకసారి సమాధానం రాసి, దాన్ని వైట్‌నర్ లేదా ఇతర మార్గాల్లో చెరిపివేస్తే, ఆ పేపర్లను ఇన్‌వాలిడ్‌గా పరిగణిస్తారని తెలిపారు. ప్రతి మూడు తప్పులకు ఒక మైనస్ మార్కు ఉంటుందన్నారు. కాగా, స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల జాబితాలు శాప్ నుంచి రానందున గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల ఫలితాలు నిలిచిపోయాయని తెలిపారు. స్పోర్ట్స్ కోటా మినహా మిగిలిన పరీక్షల ఫలితాల ప్రక్రియ మొత్తం పూర్తయిందన్నారు. గ్రూప్-2లో 1634 మంది అభ్యర్థుల కంటిచూపు, 24 మంది అభ్యర్థుల వినికిడి రిపోర్టులు అందాల్సి ఉందన్నారు. గ్రూప్-1, 2 ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని అభ్యర్థులను కోరారు. కాగా, త్వరలో విడుదల చేసే నోటిఫికేషన్లలో తక్కువ పోస్టులున్నందున అన్నింటికీ కలిపి ఒకేసారి పరీక్షలు నిర్వహించాలని భావిస్తోంది.

## నేడు విశాఖలో ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ సదస్సు

ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సదస్సు మంగళవారం విశాఖపట్నంలో జరగనుంది. ఈ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో 20 కంపెనీలకు చెందిన సీఈఓలతో ఆయన సమావేశమవుతారు. మారిటైమ్ రంగానికి చెందిన ఆరు స్టార్ట్‌పల నిర్వాహకులతోను చంద్రబాబు సంభాషిస్తారు. స్వరా?ంధ్ర 2047లో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా మార్చేందుకు ఈ సదస్సు దోహదపడుతుంది. ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్‌ను కూడా సీఎం ప్రారంభించనున్నారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల టౌన్ 8 వ వార్డు సచివాలయం పక్కన లింగమయ్య వీధిలో 8 వార్డు టిడిపి ఇంచార్జ్ ఉప్పరి సుబ్రహ్మణ్యం (సుబ్రి ) , క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పరి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు . అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని , ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .ఈరోజు 1 సెప్టెంబర్ 2025 వ తేదీన నంద్యాల 8 వార్డు లోని లింగమయ్య వీధిలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం టిడిపి అభిమాని ఫిరోజ్ (గాంధీ) పింఛన్



లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు .ఈ కార్యక్రమంలో నంద్యాల కమిషనర్ శేషన్న , పిడి వెంకట దాస్ , పసుపులేటి నారాయణ , మాజీ కౌన్సిలర్ రవికుమార్ , బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా , మైమూన్ , నాగలక్ష్మి , దండు సత్యం , రాముడు , గౌస్ , ఉదయ్ , షబ్బీర్ , అంగం శ్రీనివాసులు , 19 వ వార్డు టిడిపి ఇంచార్జి షేక్ మున్నా , 15 వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ ,15 వార్డ్ టీడీపీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు , మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భరోసా ఎన్టీఆర్ పెన్షన్లు

## గ్రామ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 1 :** ఎన్టీఆర్ భరోసా ద్వారా మంజూరవుతున్న పెన్షన్లు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని బండి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా కింద మంజూరైన పెన్షన్లను లక్ష్మీరెడ్డి పలువురు వ్యక్తులకు పంపిణీ చేశారు. సందరర్భగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో గ్రామాలను అభివ ృద్ధి చేస్తున్నారని అన్నారు. రాజకీయ పక్షపాతం లేకుండా అన్ని వర్గాలకు సమ న్యాయం చేస్తూన్నారని అన్నారు. పంచాయతీ కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ సచివాలయం వన్ పరిధిలో 454 మందికి వివిధ రకాలుగా పెన్షన్లు మంజూరు కాగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామాలలోని బూత్ కన్వీనర్లు, క్లస్టర్లు, యూనిటీ ఇన్చార్జులు ఇంటింటా తిరిగి ఉత్సాహంతో పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షన్లు అందుకునే సమయంలో వ ృద్ధులు మహిళల కళ్ళల్లో ఆనందం కనబడుతూ ఉందని పలువురు నాయకులు పేర్కొన్నారు.

# అభివ ృద్ధి, సంక్షేమకు కేరాఫ్ అడ్రస్ టీడీపీ ప్రభుత్వం.



## దేశంలోనే టాఫ్ 3 లో సీఎం చంద్రబాబు ఉన్నారు. ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు, మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**పల్లె వెలుగు నంద్యాల.** అభివ ృద్ధి, సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వమేనని, దేశంలోనే టాఫ్ 3 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారని, ఆనాడు హైదరాబాద్ ను అన్నిరంగాల్లో అభివ ృద్ధి చేయడంతో నేటికీ అక్కడి ప్రజలు సీఎం చంద్రబాబు గురించే మాట్లాడు కుంటున్నారని, చంద్రబాబు నాయకత్వంలో తాను ఎంపీగా పనిచేయడం అద ృష్టంగా భావిస్తున్నానని , నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం తూర్పు, పరమట ప్రాతకోట గ్రామాల్లో, మిడ్తూరు మండలం కడుమూరు గ్రామాల్లో ఎంపీ నిధులతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించి, అర్హులకు ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ఇప్పటికి ప్రజలు సిమెంట్ రోడ్లు, తాగునీటి కుళాయిలు, రక్షత మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులు, రైతులకు ఉపయోగపడే ఆయకట్టు రోడ్లు, చెక్ డ్యామ్ లు, కొత్త చెరువుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలు, సాగునీరు, తాగునీరు అందించిన అప్పటి ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మధ్యలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఏమీ అభివ ృద్ధి చేయలేదని, గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివ ృద్ధి పూర్తిగా కుంటుపడిందని నియోజకవర్గం ప్రజలే చెబుతున్నారన్నారు. ఆనాడు సీఎం చంద్రబాబు నాయకుడు హైదరాబాద్ ను అన్నిరంగాల్లో అభివ ృద్ధి చేశారు కాబట్టే నేటికీ అక్కడి ప్రజలు చంద్రబాబును గుర్తుపెట్టుకొని ఆయన సేవలను కొనియాడుతున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.సీఎం చంద్రబాబును చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్రం రైతులకు సాగునీరు అందిస్తూ పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి క ృషి చేస్తున్నారని, మహిళా పక్షపతిగా సీఎం చంద్రబాబు ఇంట్లో చదువుకుంటున్న విద్యార్థులందరికి తల్లికివందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, ఆర్ టీ సి లో స్త్రీ శక్తి



పథకం ద్వారా ఉచిత ప్రయాణం, ఒంటరి మహిళా, వ ృద్ధులు, వితంతు, దివ్యాంగులు తదితర అర్హులైన వారందరికీ ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ఆ కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మరో 30 ఏళ్లు రాష్ట్రం ఉమ్మడి ప్రభుత్వం కొనసాగేలా ప్రజలు దీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, పగిడ్యాల ఎం ఆర్ ఓ శివరాముడు, ఎం పి డి ఓ సుమిత్రమ్మ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ శివకుమార్, మిడ్తూరు ఎం ఆర్ ఓ శ్రీనివాసులు, ఎం పి డి ఓ రామయ్య, ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ ఇగ్బాల్, ఈ ఓ ఆర్ డి సంజన్న, కడుమూరు సర్పంచ్ రత్నమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, భగీరథ రెడ్డి, సీతారామిరెడ్డి, స్వామిరెడ్డి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ మెంబర్ కురువ రమేష్, కె. శ్రీనివాసనాయకుడు, రామానాయకుడు, పైడిపాలెం నాగేశ్వరావు, నాగశేషులు, దశరథ రామిరెడ్డి, అల్లి ఉసెన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో బేడ బుడగ జంగం కులాన్ని ఎస్ సి జాబితాలో చేర్చాలని గళమెత్తిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘన సన్మానం .



**పల్లె వెలుగు నంద్యాల.** సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని గ్రామ సర్పంచ్ బేడ బుడగ జంగం సిరిగిరి సుజాత, ఆ కుటుంబాల వారు ఘనంగా సన్మానం చేశారు. గ్రామ సుజాత మాట్లాడుతూ మా బేడ బుడగ జంగం కులం సమస్య గురించి ఢిల్లీలోని పార్లమెంట్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడి మాకు మనో ధైర్యం కల్పించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్ కు బేడ బుడగ జంగం కులాన్ని ఎస్ సి రిజర్వేషన్ జాబితా లో చేర్చాలని పంపడం, అసెంబ్లీ తీర్మానం అమలు చేసి సంచార జాతి అయిన మా బేడ బుడగ జంగం కులాన్ని ఎస్ సి రిజర్వేషన్ జాబితాలో చేర్చాలని పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరడం సంతోషంగా ఉందని, అందువల్ల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని మా గ్రామంలో ఘనంగా సన్మానం చేశాం అన్నారు. అదేవిధంగా మా గ్రామంలో శాశ్వత మంచినీటి పరిష్కారం ఓ ఎస్ ఆర్ ఎస్. ట్యాంక్ మరియు బోర్ మోటార్ కు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం కొరకు ఎంపీ కి వినతిపత్రం అందజేశామన్నారు.

# భారతీయ బ్యాంకింగ్ పరిశ్రమలో విలీనాలు సముపార్జనలు పై అవగాహన సదస్సు




**నంద్యాల . సెప్టెంబర్ 01 . (పల్లె వెలుగు ):** శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్)లోని ఎంబీఏ విభాగం భారతీయ బ్యాంకింగ్ పరిశ్రమలో విలీనాలు మరియు సముపార్జనలు పై సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సెషన్కు స్పీకర్ బి. నాగేంద్ర కుమార్, ఎంబీఏ 2018-20 బ్యాచ్ పూర్వ విద్యార్థి వ్యవహరించారు.అతను ప్రస్తుతం సీనియర్ ప్రాసెస్ స్పెషలిస్ట్, ఇనోసీస్, హైదరాబాద్ లో పని చేస్తున్నారు.సెమినార్లో భాగంగా బ్యాంకింగ్ రంగంలో విలీనాలు మరియు సముపార్జనల గురించి మరియు సంస్థలకు ప్రయోజనాలను తీసుకురావడంలో విలీనాలు మరియు సముపార్జనలలో ఫైనాన్స్ పాత్ర గురించి చర్చించారు, మరియు బ్యాంకింగ్తో అనుబంధ ఆర్థిక రంగంలో ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కల్పించారు. ప్రాసెస్ అనలిస్ట్ నుండి సీనియర్ ప్రాసెస్ స్పెషలిస్ట్గా మారిన స్వీయ అనుభవాన్ని పంచుకున్నారు. కార్పొరేట్లలో ప్రవేశించడానికి సరైన మార్గాన్ని ఎంచుకోవడంపై స్పష్టత పొందడానికి విద్యార్థులతో సంభాషించారు. విభాగాధిపతి డాక్టర్.ఎ.కె.నీరజా రాణి మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులు జ్ఞానం మరియు నైపుణ్యాల అభివ ృద్ధిపై, ముఖ్యంగా కమ్యూనికేషన్ మరియు ప్రజెంటేషన్పై ద ృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎస్.ఎం.డి. ఇర్షాద్ మరియు ఇతర అధ్యాపకులు కూడ పాల్గొన్నారు.

# రైతులపై అక్రమ కేసులు బనాయిస్తున్న ఎమ్మార్వో ఎస్సై నిరంజన్ రెడ్డి ని సస్పెండ్ చేయాలి

## సిపిఐ నాయకుల డిమాండ్

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 1...** రైతులపై అక్రమ కేసులు పెట్టిన ఎమ్మార్వో ఎస్సైని సస్పెండ్ చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సుదర్శన్,సిపిఐ ఆదోని పట్టణ కార్యదర్శి వీరేష్ కల్లుబావిరాజు రైతు సంఘం ఆదోని ఉపాధ్యక్షులు గోపాల్ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ నాయుడు సిపిఐ మండల సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర %ఖఅఎట% తాలూక అధ్యక్షులు జాఫర్ సిపిఐ పార్టీ సభ్యులు రాజు మాట్లాడుతూ పెద్దకడబూరు మండల పరిధిలో కల్లుకుంట గ్రామంలో సర్వే నెంబరు 177/1 174/3 177/3 177/3%ఖ%177/3బి 177/4 ఈ సర్వే నెంబర్లు గల భూమి గత నాలుగు సంవత్సరాల నుండి %=దా=% కేసు నడుస్తుంది గతంలో ఎస్సై శ్రీనివాసులు ఈ సర్వే నెంబర్లు పై 145 సిఆర్పిఎస్ విధించడం జరిగింది అప్పట్నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ నియమాలను పాటిస్తూ జిల్లా కలెక్టర్ దగ్గర నడుస్తున్నటువంటి ఆర్ఓఆర్ కేసు నిబంధనలను పాటిస్తున్నటువంటి పేద రైతుల పైన సిపిఐ నాయకులు పైన శనివారం రోజున అక్రమంగా 145 సిఆర్పిఎస్ ఉల్లాయించారని పెద్దకడబూరు తాసిల్దార్ ఎస్సై నిరంజన్ రెడ్డి ఇద్దరు కలిసి పెత్తందారులకు సహకరిస్తూ పేద రైతుల పైన నాయకుల పైన అక్రమ కేసులు బలాయించడం చాలా సిగ్గుచేటని మరి ఎస్ఐ గారు విచారణ చేయకుండా ఎమ్మార్వో గీత ప్రియదర్శిని చెప్పిందే ఈయనకు వేద వాక్యం పేద రైతులు గాని సిపిఐ నాయకులు గాని ఆ యొక్క పొలంలో పోయి ఉంటే వాస్తవాలు చూపిస్తే మేము ఏ శిక్ష వేసిన దానికో అర్హతగా ఉంటామని ఎలాంటి విచారణ చేయకుండా అక్రమ కేసులు బనాయిస్తూ పెత్తందారులకు కొమ్ముకాస్తున్నటువంటి ఎస్సై నిరంజన్ రెడ్డిని ఎమ్మార్వో గారిని వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు గతంలో కూడా సిపిఐ నాయకులు మండల ఎస్సై నిరంజన్ రెడ్డి విచారణ జరపకుండగా ఆయనే ఎంఆర్ ఆఫీసులో పేపర్ లంతా కింద పారేసి ఫర్నిచర్స్ అంతా కింద పారేసి అక్రమంగా కేసులు బనాయించడం జరిగింది ఒక్కసారి మండలంలో ఏ కేసు రావాలన్నా మళ్ళీ మండల ఎస్సై గారికి ఎవరు ఎక్కువ ముడుపులు చెల్లిస్తే వారికే న్యాయం ఇది మనం ప్రజాస్వామ్య



ఉన్నామా లేక ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఏది చెప్తే ఆ చట్టంలో ఉన్నామా విచారణ జరపకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నటువంటి ఎస్సై %ఎతీశీ% పై తగు చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై జిల్లా ఎస్పీ గారు జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి పేద రైతులకు న్యాయం చేయాలని విన్నవిస్తున్నాం మాకు న్యాయం జరగకపోతే సీఎం దగ్గరకు కూడా వెళ్లడానికి సిద్ధంగా ఉంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో గోపాల్ నాగేష్ నర్సింహులు తిక్కన్న ఇస్మాయిల్ ఇరానీ పటేల్ డోల హనుమంతు గోపాల్ రామాంజనేయులు గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు

# పింఛన్లతో పేదలకు ఆసరా



**మహానంది, పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు నిరుపేదలకు ఎంతో ఆసరా ఉంటుందని మసీదుపురం మాజీ సర్పంచ్, బూత్ కన్వీనర్ నరాల జయ చంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలంలోని గ్రామాల్లో తెల్లవారుజాము నుంచే ఎన్టీఆర్ భరోసా ఫించన్లలను, టీడీపీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అదేవిధంగా మసీదుపురం గ్రామంలో మాజీ సర్పంచ్ నరాల జయ చంద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు.

# మలేరియా అధికారుల సుడిగాలి పర్యటన

## పారిశుద్ధ లోపం వల్లనే వ్యాధులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 1 :** గ్రామాలలో పారిశుధ్య లోపం కారణంగానే వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయన్న విషయాన్ని జిల్లా అధికారులు గుర్తించారు. సోమవారం జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు, సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సంబంధిత వైద్యులు భావన రెడ్డి సబితలతో మాట్లాడారు. తర్వాత బండి ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో ఆకుల శివక ృష? కు సంబంధించిన ఇంటిని పరిశీలించారు. తిరుపతి రుయా ఆస్పత్రికి వెళ్లి పిల్లలకు ఎలాంటి పరీక్షలు చేయించుకున్నారు అన్న విషయం గురించి జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు వాకబు చేశారు. ఆ ప్రాంతంలో డ్రమ్ములలో నిలువ ఉంచిన నీటిని ఆయన పరిశీలించారు. అదే ప్రాంతంలో పురాతనమైన బావిని కూడా ఆయన పరిశీలించారు. రెండు రోజుల క్రితమే ఈ బావిలో వేస్ట్ ఆయిల్ ను చల్లించడం జరిగిందని మలేరియా ఆరోగ్య కార్యకర్త చక్రధర్ డీఎంఓ కు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జిల్లా మలేరియా అధికారుల వెంట ఎంపీహెచ్ ఈవో రవికుమార్ తదితరులు ఉన్నారు.

**నారాయణపురం పి హెచ్ సి ని సందర్శించిన మలేరియా అధికారి** జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు సోమవారం మధ్యాహ్నం గిరిజన ప్రాంతంలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయా లేదా నమోదు అవుతూ ఉంటే ఎన్ని చూశారు ఓపి లిస్టులో ఎంతమందికి జ్వరాలు వస్తున్నాయి అన్న విషయాలను గురించి రికార్డులను తనిఖీ చేశారు. గత నెలలో మెడికల్ క్యాంపులు ఎక్కడెక్కడ నిర్వహించారు అన్న విషయాలపై వైద్యాధికారి దినేష్ ను మలేరియా అధికారి చంద్రశేఖర రావు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎఫ్ డి పి ప్రోగ్రాం లో వైద్యాధికారి కూడా పాల్గొంటున్నారా లేదా అన్న విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ డి పి ప్రోగ్రాం లో వైద్యాధి కారి కూడా పాల్గొనాలని సూచించారు. ప్రోగ్రామ్ లో పాల్గొంటే ఆస్పత్రి నిర్వహణ ఇబ్బందిగా ఉంటుందని వైద్యాధికారి దినేష్ మలేరియా ఆఫీసర్ కు వివరించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని డిఎమ్ఓ సూచించారు. ప్రతిరోజు వైద్య సిబ్బంది గ్రామాలలో ఇంటింటా తిరిగి ప్రజలు వ్యాధులకు గురైన విషయాలను గుర్తించి వెంటనే వైద్య సహాయక చర్యలు చేపట్టాలని డి ఎం ఓ సిబ్బందిని ఆదేశించారు. గ్రామాలలో వ్యాధులు వ్యాప్తి చెందేందుకు పారిశుద్ధ్య లోపం వల్లే అన్న విషయం తాము గుర్తించడం జరిగిందని విషయంపై పంచాయతీ అధికారంతో చర్చించడం జరుగుతుందని డిఎంఓ చంద్రశేఖర రావు పేర్కొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలి

## కెవిపిఎస్ నాయకులు డిమాండ్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 1** ఆదోని మండలం పరిధిలో సంతేకూడ్లూర్ గ్రామములో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి %వీణ% ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు తిక్కప్ప, భాస్కర్, సంతేకూడ్లూర్ గ్రామ అధ్యక్షుడు రాము, కమిటీ సభ్యులు కోసిగి ఈరన్న పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం - నంద్యాల ఎన్నికలకు సమాయత్తం .

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘము ఆధ్వర్యంలో 26-9-25 తేదీన జరిగే నంద్యాల ఎన్నికలకు గౌరవ పెన్షనర్ల సంఘ సభ్యుల సమాయత్తము కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ,గౌరవ పెన్షనర్ల సంఘం సభ్యుల సమావేశం స్థానిక ఎన్జీవోస్ హోమ్ నంద్యాల నందు జరిగినది . ఈ సమావేశమునకు మాజీ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు తోట రాజగోపాల్, అధ్యక్షా ఉపన్యాసం ఇస్తూ నంద్యాల పెన్షనర్ల సంఘం ఎన్నికలలో మనమే విజేతలుగా దిగ్విజయముగా గెలుస్తామని, అందులో ఎలాంటి సందేహాస్పదము లేదని ఘంటా పథముగా చెప్పడం జరిగినది. మాజీ పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కైప సుబ్బరాయుడు మాట్లాడుతూ గత 12 సంవత్సరములుగా నియంత ృత్వ పోకడలతో కొనసాగుతున్న కమిటీ ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన చేయడం లేదని కావున ప్రజాస్వామ్య బద్దముగా పెన్షనర్ల సంఘం ఎన్నికలు కొనసాగిద్దామని చెప్పడం జరిగినది .మాజీ సంఘం నాయకులు రామసుబ్బయ్య మాట్లాడుతూ సంఘ ఎన్నికలు మనకు ఒక సవాలు లాంటిదని చెప్పడం జరిగినది .మాజీ సంఘ నాయకులు గఫార్ ఎన్నికలకు సంబంధించిన ప్రతి విషయంలో జాగురకతతో ఉండాలని ,మరియు క ృష? మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి గౌరవ సభ్యుణి? ఎన్నికలకు సమాయత్తం చేయాలని మరి ముఖ్యంగా గెలుపే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని తెలపడం జరిగినది .ఖాసింవలి మాజీ ఎస్ఐ మాట్లాడుతూ సంఘ గెలుపుకు గౌరవ పెన్షన సంఘ సభ్యుల సహకారం ఎంతైనా అవసరమని నొక్కి వక్కాణించడం జరిగినది.గౌరవ సభ్యులు మేకల లింగస్వామి మాట్లాడుతూ గౌరవ సభ్యులు సంఘటిత శక్తితో బలో పేతము కావలసిన సమయం ఆసన్నమైనదని , ఎన్నికలలో ప్రతి గౌరవ సభ్యుడు గెలుపే ప్రధాన ధ్యేయంగా శ్రమించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పడం జరిగినది . ఈ సమావేశము నందు గౌరవ సభ్యులు తమ అమూల్యమైన సలహాలను ఇవ్వడం జరిగినది. గౌరవ సభ్యులు రంగనాథరావు, డికయ్య, మల్లేశ్వరుడు, రామయ్య, పద్మనాభుడు, ఖాసిం వలి, వెంకటేశ్వరరాజు, రవీంద్రనాథ్, దిబ్బారావు, నారాయణ, వెంకటేశ్వర్లు, వెంగన్న, విజయరాజు, జగన్మోహన్ రెడ్డి, క ృపాకర్, సామేలు, జయన్న, దయానంద్, గౌస్ మొహిద్దీన్, శివన్న, రామయ్య, నాగరాజారావు, సుంకయ్య మొదలగువారు సమావేశమునకు హాజరై తమ అమూల్యమైన సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో
తోట రాజగోపాల్ మాజీ అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ల సంఘము నంద్యాల



కైప సుబ్బరాయుడుమాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘము నంద్యాల
రామసుబ్బయ్య మాజీ ఎన్జీవో సంఘ నాయకులు
గఫార్ మాజీ సంఘ నాయకులు ఫారెస్ట్ డిపార్ట్మెంట్
ఖాసిం వలి మాజీ ఎస్సై
క ృష్ణ మల్లారెడ్డి మాజీ ఉపాధ్యాయ సంఘ నాయకులు
మేకల లింగస్వామి మాజీ జిల్లా అధ్యక్షులు
బీసీ వసతి గ ృహాల సంక్షేమ అధికారుల సంఘం నాయకులు పాల్గొనడం జరిగినది .

## రాష్ట్రంలో మహిళా వ్యతిరేక పాలన: వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు వరుదు కళ్యాణి




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో మహిళా వ్యతిరేక పాలన నడుస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం కర్నూలులోని ఎస్వీ కాంప్లెక్స్‌లో ఐదు జిల్లాల మహిళా అధ్యక్షురాళు ,, ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి కూడా పాల్గొన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో మహిళా సాధికారతకు ప్రాధాన్యత లభించిందని, కానీ చంద్రబాబు నాయుడు హయాంలో 'మద్యం సాధికారత' పాలన నడుస్తోందని వారు విమర్శించారు.చంద్రబాబు ఎన్నికల సమయంలో మహిళలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, నిరుద్యోగ భ ృతితో పాటు 'ఆడబిడ్డ నిధి' కూడా అందిస్తామని చెప్పి ఇప్పుడు పంగనామాలు పెట్టారని వరుదు కళ్యాణి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, అనేక అక ృత్యాలు కొనసాగుతున్నాయని ఆమె ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం మద్యం ఏరులై పారుతోందని, గ్రామ గ్రామాన బెల్టు షాపులతో రాష్ట్రాన్ని 'మద్యాంధ్రప్రదేశ్'గా మార్చిందని వారు విమర్శించారు. మహిళా సాధికారత పాలన తిరిగి రావాలంటే, మహిళలు చైతన్యవంతులు కావాలని వారు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క ృషి చేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పత్తికొండ శ్రీదేవి కూడా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను విచారించి న్యాయం చేస్తాం - కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా సమస్యలను విచారించి చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హామీ ఇచ్చారు. సోమవారం కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 90 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన తెలిపారు.

**త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశం** ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ముఖ్యమైనవి:** ఉద్యోగాల పేరుతో మోసాలు: కర్నూలు గీతానగర్‌కు చెందిన అరుణ అనే మహిళ, ఎమ్మార్వో ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని కుర్వ ఓం సుంకన్న రూ. 2 లక్షలు తీసుకుని మోసం చేశాడని ఫిర్యాదు చేశారు. అలాగే, కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామానికి చెందిన అశోక్, కాస్ ఫౌండేషన్ పేరుతో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తానని ఓ వ్యక్తి రూ. 4 లక్షలు తీసుకుని మోసం చేశాడని తెలిపారు. మరోవైపు, గుడూరు పట్టణానికి చెందిన ప్రభాకర్, తన కుమారుడికి బాలికల హైస్కూల్‌లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని జొన్నగిరికి చెందిన రాజు రూ. 2.5 లక్షలు తీసుకుని మోసం చేశాడని ఫిర్యాదు చేశారు. చిట్టీల మోసాలు: వాచ్‌మెన్లు, కూలీ పనులు చేసే వారి నుండి చిట్టీల వ్యాపారం చేస్తూ కర్నూలుకు చెందిన అప్సర్ భాషా రూ. 7.93 లక్షలు మోసం చేశాడని వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన లక్ష్మీదేవి, హరిక ృష?, పద్మావతి, వరలక్ష్మి, మహిలక్ష్మి ఫిర్యాదు చేశారు. కుటుంబ సమస్యలు: కర్నూలులోని బాలజీనగర్‌కు చెందిన బి.సి రామలింగం, ఆస్తులు తీసుకుని అన్నం పెట్టకుండా కుమారుడు, చిన్న కోడలు ఇబ్బందులు పెడుతున్నారని న్యాయం చేయాలని కోరారు. అలాగే, క ృష?గిరి మండలం పులిచెర్ల గ్రామానికి చెందిన మధు, తన తండ్రికి ఇద్దరు భార్యలు ఉన్నారని, చిన్న భార్య కుమారులు తన ఆస్తిని కూడా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ తన తల్లి ప్రమీలను కొట్టారని వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అప్పుల మోసం: కర్నూలు గనిగల్లీకి చెందిన షబ్బీర్, టీవీఎస్ క్రెడిట్‌లో రూ. 2 లక్షల హ్యాండ్‌లోన్ తీసుకున్నానని, మొత్తం 36 వాయిదాలు కట్టిన తర్వాత చివరి వాయిదా రూ. 7,500 ఏజెంట్ వంశీక ృష?కు ఇచ్చినా కూడా కట్టకుండా మోసం చేశాడని తెలిపారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, ఇతర సీఐలు పాల్గొన్నారు. ఫిర్యాదులన్నింటినీ విచారించి త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు.

## ఆదోనిలో దొంగలు హల్చల్

### తాళాలు వేసిన ఇ ళ్ళు ను టార్గెట్ చేస్తున్న దొంగలు

### 6 తులాల బంగారు,400 గ్రాముల వెండి చోరీ



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 1** ఆదోనిపట్టణంలోని సింహపురి కాలనీ, లక్ష్మి స్టేట్ లో ప్రభుత్వ ఉద్యోగి వంశీక ృష? ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు సుమారు 6 గ్రాముల బంగారు 400 గ్రాములు వెండి చోరీ చేసినారని బాధితుడు వంశీక ృష? తెలిపారు వంశీక ృష? తెలిపిన వివరాలు కుక్కలకు మత్తు బిస్కెట్లు తినిపించి కుక్కలను కట్టేసి ఇంటి మిద్దపైన వాటిని పెట్టి చోరీకి పాల్పడ్డారు, లక్ష్మీ ఎస్టేట్ లో రెండు ఇండ్లు లో చోరీకి ప్రయత్నించినారు అన్నారు అందులో ఒక ఇల్లు కొత్తది కాబట్టి దాని పక్కన ఉన్న మరో ఇంట్లో చోరీకి వెళ్లారు ఒక తాళం పలగొట్టి ఇంకో వాకిలి తాళం ఉండటంతో అక్కడి నుంచి వెనక్కి తిరిగి మూడో తమ ఇంట్లోకి దొంగతనానికి పాల్పడ్డారన్నారు బాధితుడు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు

## కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది.

### రాష్ట పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రైతులకు ఎల్లప్పుడూ అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఉల్లి రైతులతో రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి రైతులు తీసుకొచ్చిన దిగుబడులను పరిశీలించి వారితో మాట్లాడారు. ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామస్తులు ఆంజనేయులు, ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామస్తులు చిన్న నరసన్న, గోనెగండ్ల మండలం ఆల్వాల్ గ్రామస్తులు రామాంజనేయులు మొదలగు రైతులతో వారు పండించిన ఉల్లిని పరిశీలించి వారితో వారి దిగుబడులు ఏ విధంగా వచ్చినది అడిగి తెలుసుకున్నారు వారు ఎంత ఖర్చు పెడితే ఎంత ఉల్లి దిగుబడి వచ్చినది వివరంగా తెలుసుకున్నారు. ఈ సందరరేగా రైతులు మాట్లాడు తూ అధిక వర్షాల వల్ల పంట నష్టం చాలా ఉన్నదని, దిగుబడి తగ్గిపోయినదని కావున మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇంకా సాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ వారితో మాట్లాడుతూ... గత మూడు రోజులుగా రైతులు తమ ఉల్లి పంటను కర్నూలు మార్కెట్ యార్డుకు తీసుకురావడం, వారు పడుతున్న ఇబ్బందులను గమనించడం జరిగిందని వెంటనే అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ద ృష్టికి ఈ విషయం తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు అండగా నిలబడాలని నిశ్చయించినదని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని క్వింటాలుకు 1200 రూపాయలు చొప్పున మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆదేశించి ఈరోజు నుండి కొనుగోలు ప్రారంభించినట్లు మంత్రి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడకూడదని, నష్ట పోకూడదు అన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్వతహాగా ముందుకు వచ్చి కేజీ 12 రూపాయలు చొప్పున కొనడానికి నిశ్చయించి ఈ రోజు నుండి కొనుగోలు ప్రారంభించిందని రైతులకు తెలియజేశారు. ఇటువంటి మంచి పనులు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని, ఇది కేవలం ఆయనకే సాధ్యం అని మంత్రి టి.జి. భరత్ రైతులకు తెలియజేశారు. రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోటానికి అధికారులతో సహకరించాలని, మెత్తబడిన ఉల్లిని వేరు చేయాలని కోరారు. రైతులు తమ ఆధార్ కార్డును, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఈపాస్ రిసిప్ట్ మొదలగునవి అధికారులకు ఇచ్చినట్లు అయితే ఒక వారం లోపల మీ ఉల్లి డబ్బులు మీ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడుతాయని కావున రైతులు సహకరించాలని మంత్రి కోరారు. ఈ పర్యటనకు కడప జేడీ మార్కెటింగ్ రామాంజనేయులు, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య,కర్నూలు మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోల్కొండ హజ్మత్ బీ, వైస్ చైర్మన్ శేషగిరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మరియు కార్పొరేటర్ పరమేష్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలి

### వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలని, వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. ప్రజల సంత ృప్త స్థాయిలు పెరిగేలా అర్జీల పరిష్కారం ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించే సమయంలో అర్జీ దారునితో వ్యక్తిగతంగా మాట్లాడితే నాణ్యతగా పరిష్కారం ఉంటుందని సూచించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీల నాణ్యతను ఆడిట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 12, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, హౌసింగ్ పీడీ, డి ఆర్ డి ఏ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డి కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేత.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన 209 బూత్ కో కన్వీనర్ ఆవుల సుబ్బయ్య తల్లి వెంకట లక్ష్మమ్మ కిడ్నీ సమస్యతో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చులకు రూ.5,000 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు.

## సంచార చికిత్స ప్రోగ్రామును పరిశీలించిన జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 1 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామంలో నిర్వహిస్తున్న సంచార చికిత్స ప్రోగ్రాం ఆర్ బి ఎస్ కే నంద్యాల జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ కాంతారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ తగు సూచనలు చేశారు. సంచార చికిత్స ప్రోగ్రాం కు వస్తున్న ప్రజలతోపాటు గర్భిణులకు బీపీ, షుగర్ లాంటి వాటిని అన్నారు. నెలవారీగా మందులు కూడా ఇవ్వాలని చెప్పారు. సింగవరం గ్రామంలోని ఎంపియుపి పాఠశాలను ప్రోగ్రాం ఆఫీసర్ సందర్శించారు పాఠశాలలో నిర్వాహకులు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలని నిర్వాహకులను సూచించారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అంగవైకల్యం, చర్మవ్యాధులు,అలర్జీలు కంటికి,సంబంధించిన వ్యాధులను గుర్తించి వైద్యుల స్థాయిలో చికిత్స చేయాలని సూచించారు. పిల్లలు ఆరోగ్యానికి సంబంధించి ఎక్కువ ఇబ్బందులు పడుతూ ఉంటే డిస్ట్రిక్ట్ ఇంటర్వెన్షన్ సెంటర్ కు రెఫర్ చేయాలని కోరారు. ప్రతి గురువారం పిల్లలను పరిశీలించి ఐరన్ , ఫోలిక్ యాసిడ్ మాత్రలను విధిగా ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి సెంటర్లలోని ప్రతి పిల్లలను పరీక్షించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ గా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. పాఠశాల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందిని ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావు సూచించారు. కార్యక్రమంలో నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సమీరాతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా తెలుపుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష్ణ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, టిపిఆర్ఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని...** 1. ఇందిరాగాంధీ నగర్ నందు తమ గ ృహాలకు తమ నివాస గృహాలకు కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని స్థానికులు బి.రేఖ, కళ్యాణ్, జి.నాగరాజు విన్నవించారు. 2. ఎఫ్‌సిఐ కాలనీ శ్రీశైల దేవస్థాన ఉద్యోగుల కాలనీ డ్రైనేజీ కాలువలు, రహదారులు నిర్మించాలని స్థానికులు అశోక్ గౌడ్, రాజేష్, మల్లికార్జున, తదితరులు కోరారు. 3. స్టాంటన్ వాసవి నగర్ నందు తాగునీటి పైప్‌లైన్ లీకవ్వుతుందని, మరమ్మత్తు పనులు చేపట్టాలని కె.సుధాకర్ రెడ్డి కోరారు. 4. శ్రీనివాస్ నగర్ నందు సిసి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎస్.జాలుద్దీన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులను ఆదుకోవాలి

### రైతు సంఘం నాయకులు డిమాండ్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 1..** ఆదోని డివిజన్ పరిధిలోని ఉల్లి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు సోమవారం సబ్ కలెక్టర్ భరద్వాజ్ కు వెలితి పత్రం అందించారు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉల్లి రైతులకు క్వింటాలు 3000 రూపాయలు ధర ఇవ్వాలని, పెట్టుబడి సాయం కింద 50 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని సబ్ కలెక్టర్ గారికి మెమరీ పత్రం అందించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య, రైతు సంఘం నాయకులు కోసిగి వీరేశ్ నాయుడు, పెద్దకడబూరు తిక్కన్న మరియు ఉల్లి రైతులు పాల్గొన్నారు

## బీఎస్ఎన్ఎల్ 'ఫ్రీడం ప్లాన్' గడువు పొడిగింపు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** వినియోగదారులకు శుభవార్త. బీఎస్ఎన్ఎల్ తన 'ఫ్రీడం ప్లాన్' ఆఫర్ గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించింది. కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ జి. రమేష్ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టులో ప్రవేశపెట్టిన ఈ 'ఆజాది కా ఆఫర్'కు వినియోగదారుల నుంచి అధిక డిమాండ్ రావడంతో గడువును పెంచినట్లు ఆయన తెలిపారు.

**ఆఫర్ వివరాలు:** ఈ ప్లాన్ కింద కొత్తగా సిమ్ తీసుకునే వారికి, అలాగే ఇతర నెట్‌వర్క్‌ల నుంచి బీఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ అయ్యే వారికి ఉచితంగా 4జీ సిమ్ కార్డు ఇస్తారు. అంతేకాకుండా, కేవలం రూ. 1 రీఛార్జ్‌తో 30 రోజుల పాటు రోజుకు 2జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, 100 ఎస్సెమ్మెస్‌లు పొందవచ్చు. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 31 వరకు ఉన్న ఈ ఆఫర్‌ను ఇప్పుడు సెప్టెంబర్ 15 వరకు పొడిగించారు. ఆసక్తి గల వినియోగదారులు తమ సమీపంలోని బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ లేదా రిటైలర్‌ను సందర్శించి ఈ ఆఫర్‌ను పొందవచ్చని జి. రమేష్ తెలిపారు.

# ఉల్లి రైతులు నష్టపోకుండా కొనుగోళ్లు నిర్వహించాలి





## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఉల్లి రైతులు నష్టపోకుండా కొనుగోళ్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించి, ఉల్లి కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పర్యవేక్షణ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ ఉల్లి పంటను రూ.1200/- లకు కొనుగోలు చేస్తున్నామన్నారు.... మార్కెట్ యార్డ్ కు వచ్చిన ఉల్లి పంటను క్వింటాల్ రూ.1200/- లకు కొనుగోలు చేయాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు.. మార్కెటింగ్ ఏడి నిర్దేశించిన ఇండెంట్ ప్రకారం రైతు బజార్లకు ఉల్లిని తరలించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు మిగిలిన నిల్వలను గో డౌన్ లో ఉంచి అవసరం బట్టి ట్రాన్స్పోర్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు.. ఇప్పటివరకు ఎంత ట్రేడింగ్ చేశారనే వివరాలను కలెక్టర్ మార్కెట్ యార్డ్ సెక్రెటరీ, మార్క్ ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు..అక్కడే ఉన్న ఉల్లి రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక ఉల్లి రైతు కూడా నష్ట పోకూడదనే రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ మాసంలో కూడా కొనసాగించడం జరుగుతుందన్నారు. కావున రైతులు పంట కోతకు వచ్చేవరకు తమ పొలంలో ఉంచి గడ్డ మంచి సైజుకు వచ్చిన తరువాత కోత మొదలు పెట్టాలని, మరియు ఉల్లి గడ్డలను బాగా ఆరబెట్టుకుని మార్కెట్ కి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు సూచించారు... కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డిఎం రాజు, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## పేదలకు పెద్దన్నగా అవ్వ తాతలకు అండగా నిలిచిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..



గడివేముల పల్లె వెలుగు నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో సెప్టెంబరు 1 తేదీన పెం పెన్షన్ పంపిన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు కుటమి టీడీపి నాయకులు మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు . అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని , ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .ఈరోజు 1 సెప్టెంబర్ 2025 వ తేదీన పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందనది .అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



గూడూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 31 తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్య మంత్రి. నారాచంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు.ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కర్నూల్ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ డి. విషు?వర్ధన్ రెడ్డి , కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం గూడూరు మండలం గుడిపాడు గ్రామంలో గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జె సురేష్ పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందఠరేగా జె. సురేష్ మాట్లాడుతూ వ ృద్ధులు వితంతువులకు 4000,దివ్యాంగులకు కుష్టి వ్యాధిగ్రస్తులకు 6000, కిడ్నీ కాలేయము తల సేమియా బాధితులకు 10000,పూర్తి వైకల్యం ఉన్నవారికి 15000 రూపాయలను, ప్రతినెలా ఒకటో తేదీనే ఇస్తున్నటువంటి ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం.అలాగే రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు అధికంగా ఉన్నప్పటికీ ఒకపక్క అభివ ృద్ధి, సంక్షేమం, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరిగింది. వీటిని జీరి?ంచుకోలేని వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారానికి తెరలేపుతూ ఫేక్ ప్రచారం చేయిస్తున్నారు,రాష్ట్రంలో ఎక్కడ కూడా పింఛన్లు తొలగించకూడదనే ఉద్దేశంతో మా నాయకుడు ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబునాయుడు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి అనే ఉద్దేశంతో ఉన్నారు. అర్హులైన దివ్యాంగుల పింఛన్లను తొలగించకుండా,అనర్హులైన దివ్యాంగుల వారు దొంగ సర్టిఫికెట్ల పేరుతో మోసంచేస్తూ పింఛన్లు పొందుతున్నటువంటి వారికి మరొకసారి అవకాశం కల్పిస్తూ డాక్టర్ సర్టిఫికేట్ తీసుకొని వచ్చిన వారికి అర్హుల జాబితాలో ఉంటే కచ్చితంగా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయినందున ప్రజలందరూ సంతోషంతో ఉన్నందున ఈ వైసీపీ కుట్ర దారులు వైసిపి నాయకులు దాని జీరి?ంచుకోలేక చేస్తున్నటువంటి దుర్మార్గమైన ఆలోచన తప్ప మరొకటి లేదని ఈ సందఠరేగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు గుడిపాడు మహేష్ రెడ్డి. భూత్ ఇంచార్జీలు,ఎంపిటిసి భర్త ఎర్రమల. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లను అందజేయడం జరిగింది.

## సంచార చికిత్స కార్యక్రమన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్.రఘు తనిఖీ చేశారు



గూడూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 31 కె.నాగలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గుడిపాడు గ్రామములో జరుగుచున్న సంచార చికిత్సకార్యక్రమన్ని జిల్లా నోడల్అధికారి డాక్టర్.రఘు తనిఖీ చేశారు.అనంతరం మాట్లాడుతూ.గఠిణీలు సరైన పౌష్టికాహారము తీసుకుంటే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యకరంగా ఉంటారు,లేకుంటే వారిలో పోషక లోపం తలెత్తి పుట్టే బిడ్డలపై ప్రభావంచూపుతుంది, ఫలితంగా బరువు తక్కువగా పుట్టడం, నెలలు నిండకుండానే జన్మించడం, ఊపిరితిత్తులు పనిచేయకపోవడము, రక్తంలో చీము చేరడము,శరీరంలోని అవయవాలు సరిగా అభివ ృద్ధి చెందక పోవడము,ఎదుగుదలలో లోపాలు ఉంటాయని తెలిపారు.తొమ్మిది నెలలు పూర్తయిన తరువాత పుట్టిన పిల్లలు సాధరణంగా రెండున్నర కిలోల బరువు తప్పనిసరిగా ఉండాలి కొన్ని సార్లు ఉండాల్సిన దానికన్నా తక్కువగా ఉంటారు, ఇలాంటి వారిలోనూ సమస్యలు వస్తాయని తెలిపారు.క్షేత్రస్థాయిలో ఉంటున్న ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు గఠిణీలకు పోషకాహారముపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమములో వైద్యులు డాక్టర్.శ్రీదేవి.సామాజిక ఆరోగ్య అధికారి ఆనందమ్మ ,క్షేత్ర స్థాయి పర్యవేక్షకులు ధర్మ శేఖర్.మంగమ్మ,వెంకటేశ్వరమ్మ ,ఆరోగ్య కార్యకర్త ఉషా,ఆషా కార్యకర్త మరియు ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పెన్షన్ పంచుతున్న ఎమ్మెల్యే దస్తగిరి



సి.బెళగల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 1 ఒకటవ తారీకు రావడంతో సి.బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామంలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ సామాజిక పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.గ్రామంలో ప్రతి ఇంటికి వెళుతూ అవ్వ తాతలకు,వికలాంగులకు, లబ్ధిదారులకు పెన్షన్ పంచుతూ వారి కళ్ళల్లో ఆనందం చూశారు.ఇలా ప్రతినెల పెన్షన్ పంపిణీ ఒక పండుగ వాతావరణంలో చేస్తున్న చంద్రబాబు నాయుడు గారికి,పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు.ఏమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్లు తీసివేస్తున్నారు అని అసత్య ప్రచారాలు ఎవరు నమ్మవద్దు అర్హులందరికీ కచ్చితంగా పెన్షన్ అందుతుందని ఎవరు అధైర్య పడవద్దు అని పేర్కొన్నారు.అలాగే కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలన్నీ సిఎం నారా చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారని తల్లికి వందనం,ఉచిత బస్సు ప్రయాణం,అన్నదాత సుఖీభవ,ఉచిత గ్యాస్ లు,పెన్షన్ పెంపు,మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు, ఇంక ఎన్నో సంక్షేమ అభివ ృద్ధి మొదలగు కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,నాయకులు,సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, మరియు అధికారులు,సచివాలయం సిబ్బంది,గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువులను వ్యవసాయ వినియోగ నీకిమాత్రమేఉపయోగించండి

### మండల వ్యవసాయ అధికారిని ప్రమీల



దొర్నిపాడు సెప్టెంబర్ 1పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని రైతు సోదరులు ప్రభుత్వం అందించే ఎరువులను వ్యవసాయ వినియోగాలకు ఉపయోగించాలని ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగించరాదని మండల వ్యవసాయ అధికారి ప్రమీల అన్నారు సోమవారం దొర్నిపాడు మండలంలోని కొండాపురం గ్రామంలో గల సాగర్ సంఘంలో ఉన్న ఎరువులను కోయిలకుంట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు %చీ%. సుధాకర్ మండల వ్యవసాయ అధికారి వి.ప్రమీల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లోని ఎరువులకు సంబంధించిన రిజిస్టర్ లు, స్టాక్,డి బి టి మరియు ఎరువుల పంపిణీ తనిఖీ చేయడం జరిగింది.ఎరువులు అధిక ధరకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. రైతులు ఎరువులు వ్యవసాయ అవసరాలకు మాత్రమే వినియోగించాలని ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగించకూడదని తెలపడం జరిగింది.అవసరాన్ని బట్టి యూరియాను తెప్పిస్తామని రైతుల ఆందోళన పడాల్సిన అవసరం లేదనితెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్,%హీూూ -ఎ%. ప్రమీల, సొసైటీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ నివారణ పై అవగాహన...

కోసిగి, సెప్టెంబర్ - 01 (పల్లె వెలుగు): మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటెన్సిఫైడ్ ఇనార్మేషన్ ఎడ్యుకేషన్ ఐఈసి క్యాంపెయిన్, హెచ్ఐవి, ఎయిడ్స్ పై నివారణ అవగాహన మరియు కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ కర్నూలు జిల్లా, ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో స్టూడెంట్స్ కు హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్ఐవి, ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎఆర్టి మందులు, ఏపీఎస్ఏసిఎస్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097, మాదకద్రవ్యాల వాడకం గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నీ ప్రాజెక్ట్ మేనేజర్ మాలిక్, ప్రిన్సిపాల్ టి. లక్ష్మీ దేవి మరియు డాక్టర్ కిరిటి వైద్య అధికారి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిప్ సిబ్బంది రంగన్న, యెర్రిస్వామి, ఉగేంద్ర దేవి, భవానీ, ఈశ్వరమ్మ సిహెచ్ఓ, హేమరెడ్డి సిహెచ్ఓ, మల్లికార్జున హెల్త్ అసిస్టెంట్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రొద్దుటూరు జిల్లా చేయాలి బహుజన్ సమాజ్ పార్టీ



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 1 పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన జిల్లాలను ఏర్పాటు చేసే ప్రక్రియ జరుగుతున్నందు వలన ప్రొద్దుటూరు ను జిల్లా గా పరిగనించాలని ప్రొద్దుటూరు ఎమ్మార్వో మరియు మండల మెజిస్ట్రేట్ గారికి బహుజన్ సమాజ్ పార్టీ మెమో ఇవ్వడం జరిగింది ప్రొద్దుటూరు ను జిల్లా చేయడం వలన ప్రొద్దుటూరు వ్యాపార పరంగా మరియు రియల్ ఎస్టేట్ మరియు ఇండస్ట్రియల్ పరంగా మరింత గొప్పగా అభివ ృద్ధి చెందుతుంది. పక్క జిల్లాలనుంచి కూడ వేల సంఖ్యలో ప్రొద్దుటూరు కి వస్తుంటారు ఇవే కాక మిగతా పరిస్థితులు మరియు ముఖ్యమైన అంశాలు పరిశీలన చేసి కచ్చితంగా ప్రొద్దుటూరు ను జిల్లాగ పరిగనించాలి అని పేర్కొన్నరు ఈ కార్యక్రమం లో ప్రొద్దుటూరు బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిరణ్ మరియు జిల్లా కార్యదర్శి తీట్ల రవికుమార్ పాల్గొన్నారు

## గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి.

### శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి..



మహానంది, పల్లె వెలుగు రాష్ట్రంలోని గిరిజనుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మహానంది సమీపంలోని చెంచులక్ష్మి గూడంలో గిరిజనులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.గూడెంలోని గిరిజనుల సమస్యల గురించి అడిగి తెలుసుకుని,వెంటనే పరిష్కరించేందుకు క ృషి చేస్తానన్నారు. గిరిజన పిల్లలు సక్రమంగా బడులకు వెళ్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం గిరిజన యువకులతో కలిసి సరదాగా వీళ్ళు ఎక్కు పెట్టి బాణం వేశారు. ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ. రూ.4,000 పింఛన్ అందిస్తూ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కేవలం నగదు సహాయమే కాదు, ప్రజల పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో కేసి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మహానంది తహశీల్దార్ రమాదేవి ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గాజులపల్లె గంగవరపు ఉమా మహేశ్వర్ రెడ్డి మండల టిడిపి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఏ ఒక్కరి పింఛన్లు రద్దుకావు... ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అర్హులైన ఏ ఒక్కరి పింఛన్లు రద్దు కావని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..కర్నూలు జిల్లా దేవనకొండలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన , లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ డబ్బులను అందజేశారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సొంత నియోజకవర్గం లో జరిగిన జెడ్పిటీసీ ఎన్నికలో ఓటమి చెందడం జీరి?ంచుకోలేక జగన్ పెన్షన్లపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు... పింఛన్లు తొలగించారంటూ ప్రతిపక్ష పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారాలను నమ్మవద్దని సూచించారు... అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందన్న ఆయన, వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని సూచించారు...అనంతరం పార్టీ మండల కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశమైన ఎంపీ నాగరాజు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై చర్చించి, దిశా నిర్దేశం చేశారు... ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, పార్టీ నాయకులు ఉచ్చిరప్ప,ఆకుల వీరేశ్,బడిగింజల రంగన్న, మలకన్న,కప్పట్రాళ్ల మల్లికార్జున,సర్పంచులు,ఎంపీటీసీలు ,జనసేన,బీజేపీ నాయకులు, ఎంపీడీఓ జ్యోతి పాల్గొన్నారు...

## విజన్ ఉన్న నాయకులు, దార్శనీకుడు 4 సార్లు ముఖ్యమంత్రి గా సుపరిపాలన అందించిన నాయకులు తెలుగు దేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు.

### రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్థాక్ అహ్మద్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్థాక్ అహ్మద్ తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మౌలానా ముస్థాక్ అహ్మద్ మాట్లాడుతూ ఈ రోజుతో విజనరి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు 30 సంవత్సరాలు నాయకత్వం పూర్తి చేసుకున్న నాయకులు, 4 సార్లు ముఖ్యమంత్రి గా సుపరిపాలన అందించిన నాయకులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు.నారా చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకే పాలనను తీసుకొని వచ్చిన దార్శనీకుడని, పేదల కొరకు వారిని అభివ ృద్ధిలోకి తీసుకొని రావాలని పూర్.. టూ..రిచ్.. అనే కాన్సెప్ట్ ని అమలులోకి తీసుకొని వచ్చారన్నారు.పేదలను ధనికులుగా మార్చాలనే ఉద్దేశంలో పేదలను అభివ ృద్ధిలోకి రావాలని ధనిఖులు పేదలను ఆదుకోవాలని పీ4 కార్యక్రమాన్ని రూపొందించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు.మనం మనుషులం సాటి పేదవారిని మనవంతు సహాయంగా పేదలను ఆదుకొని ధనికులుగా మార్చాలనే ముఖ్య ఉద్దేశం చంద్రబాబుది అన్నారు.అదేవిధంగా ముస్లీం ఇమాంలకు,మోజన్ల ను అదుకోవాలని వారికి గౌరవం వేతనం ఏర్పాటు చేశారు.రాష్ట్రం విడిపోయిన తరువాత కర్నూలు లో144 ఎకరాలలో అబ్దుల్ హఖ్ యూనివర్సిటీ నిర్మించారు.సాగు నీరు.తాగు నీరు..లాంటీ సంక్షేమ పథకాలను రూపొందించారు.ఐటీ హైటేక్ సిటీ ని ఏర్పాటు చేసి ఈ రోజు హైదరాబాదును ఐటీ హబ్ గా నలబెట్టారని అన్నారు.అదేవిధంగా తల్లి కి వందనం పథకం ద్వారా తల్లులకు ఎంతమంది విద్యార్థి పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ద్వారా అందరి పిల్లల తల్లుల ఖాతాలలోకి నిధులను వేశారన్నారు. తల్లుల ముఖాలలో ఆనందాలను చూస్తున్నామని తెలిపారు.

## 93.29 శాతం పెన్షన్ పంపిణీ



సి బెళగల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 1 సి.బెళగల్ మండలంలో సోమవారం ఒక్కరోజే 93.29శాతం పెన్షన్ పంపిణీ చేశారాని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సామజిక, వితంతు, దివ్యాంగుల, కళాకారులకు అందిస్తున్న పెన్షన్ మంగళవారం మండల వ్యాప్తంగా 7069మందికి సెప్టెంబర్ నెలకు సంబందించిన పెన్షన్ మంజూరు కాగా 6595మందికి పెన్షన్ అందించినట్టు అధికారులు తెలిపారు. పెన్షన్ అందని వారికీ వారి గ్రామ సచివాలయం దగ్గర లేదా పెన్షన్ దారుడి ఇంటి దగ్గరే పెన్షన్ అందిస్తారని, పెన్షన్ అందని వారు ఆదర్య పడవల్సిన అవసరం లేదని పెన్షన్ దారులు గమనించాలని మండల ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు.

# మాట ఇచ్చి మోసం చేస్తారా.

**గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ .**
**సుగాలి ప్రీతి కేసును ఎన్నికల్లో ఆయుధంగా వాడుకున్న పవన్ అధికారంలోకి వస్తేనే గాలికోదిలేస్తారా.**
**గిరిజన బిడ్డ ప్రీతికి న్యాయం జరిగే వరకూ కుటుంబానికి అండగా ఉంటాం.**
**నంద్యాల సూరజ్ గ్రాండ్ హోటల్లో ప్రీతి తల్లి పార్వతికి వీల్ చైర్ యాత్రకు మద్దతుగా గిరిజన ప్రజా సమాఖ్య, అన్ని సంఘాల నేతలు అన్ని సంఘాలు సంపూర? మద్దతు ప్రకటిస్తూ తీర్మానం.**

పల్లె వెలుగు నంద్యాల. సుగాలి ప్రీతి బాయి కేసును ఎన్నికల్లో ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట ఇచ్చి మోసం చేశారని రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, ప్రీతి బాయి తల్లి పార్వతి ఆరోపించారు. అధికారం లోకి వస్తే సుగాలి ప్రీతి కేసు ఫైల్పైనే తొలి సంతకమని చెప్పిన పవన్ కళ్యాణ్ యావత్ గిరిజన జాతికే నమ్మకద్రోహం చేశారని రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, ఇతర గిరిజన సంఘాల నేతలు తల్లి సుగాలి పార్వతి మండిపడ్డారు. ప్రీతి కుటుంబానికి జరిగిన అన్యాయంపై అన్ని గిరిజన సంఘాల నాయకులు పార్వతి వీల్ చైర్ యాత్రకు సంపూర? మద్దతు తెలుపుతూ ఆమెకు అండగా నిలుస్తామని తీర్మానం చేశారు. హత్యాచారానికి గురైన ప్రీతి బాయి అంశాన్ని పవన్ ఎన్నికల ముందు ప్రచారానికి వాడుకున్నారని, ఇప్పుడు గాలికొ దిలేశారని నిప్పులు చెరిగారు. అధికారం చేపట్టి 14 నెలలు గడుస్తున్నా ఆ కేసు ఊసెత్తడం లేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం పవన్ కళ్యాణ్ తమ కుటుంబానికి నమ్మక ద్రోహం చేశారని సుగాలి పార్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సుగాలి ప్రీతి బాయికి నమ్మక ద్రోహం' పేరుతో సోమవారం నంద్యాల పట్టణంలోని హొటల్ సూరజ్ గ్రాండ్ నందు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో గిరిజన సంఘా లతో కలిసి మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందరరేగా జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, మాట్లాడుతూ ప్రీతి బాయి కి జరిగిన అన్యాయాన్ని తలచుకొని పార్వతి కన్నీటి పర్యంత మయ్యారు. ప్రీతిని అతికిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమి దేళ్లుగా న్యాయ పోరాటం చేస్తున్నా ఎలాంటి న్యాయం జరగడం లేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఆయా బహిరంగ సభలలో ప్రీతి కేసును ఆ విధంగా వాడుకొని గిరిజన జాతిని కించపరుస్తూ అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ఈరోజు అధికారం వస్తేనే ప్రీతి బాయి కేసును నీరు గారు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సుగాలి ప్రీతి (14) కర్నూలు జిల్లాలోని కట్ట మంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ హైస్కూల్ లోచదువుకునేది. ఆ బాలిక 2017 ఆగస్టు 19న హాస్టల్లో ఫ్యాన్కు ఉరివేసుకుని మరణించినట్లు స్కూల్ యాజమాన్యం అప్పట్లో ప్రకటిం చింది. కానీ ఆమె తల్లిదండ్రులు రాజు నాయక్, పార్వతి తమ కుమార్తెపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారని పోలీసులకు చెప్పినప్పటికీ అప్పటి టిడిపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ప్రీతి బాయి కేసును నీరు గార్చారన్నారు.ప్రీతి విషయంలో ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలయ్యాయ న్నారు. తొలి సంతకం ఏమైందని ప్రశ్నించారు. గిరిజనులు అంటే ఓటుకు మాత్రమే పనికొస్తారా? అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిలదీశారు. పవన్ కళ్యాణ్కు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుర్తున్న పేరు.. అధికారంలోకి వచ్చాక గుర్తు రావడం లేదని మండిపడ్డారు.ఎన్నికల ముందు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి డిప్యూటీ సీఎం అయ్యాక పవన్ ఈ కేసును గాలికి వదిలేయడం సిగ్గుచేటన్నారు.అత్యాచారం చేసి హత్య చేశారని, దాన్ని సూసై డ్గా చిత్రీకరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్కూల్ చైర్మన్ వి.జనార్ధనరెడ్డి కుమా రులు హర్షవర్ధనరెడ్డి. దివాకర్ రెడ్డితోపాటు మరికొందరిని నిందితులుగా పేర్కొన్నారు. అప్పట్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో చట్టాల కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. పవన్.. ప్రీతికి మాత్రం న్యాయం చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు.



**ప్రీతి తల్లి పార్వతి మాట్లాడుతూ**

అవిటి తల్లిని అయిన తాను పోరాటం చేస్తున్నా ఇప్పటి వరకు ఎందుకు న్యాయం చేయలేకపోయారని ప్రశ్నించారు. గవర్న రను కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజే స్థానన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రీతి కేసుపై చర్చించాలని పార్వతి డిమాండ్ చేశారు. కేసును సీబీఐ లేదా సిటు అప్పగించి విచారణ జరిపించాలన్నారు. హంతకులను కఠినంగా శిక్షిం చాలని కోరారు. తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై డిజిటల్ ప్రచారం చేస్తానని, రాష్ట్రంలో ఉన్న అన్ని దళిత గిరిజన సంఘాలతో కలిసి పోరాటం చేస్తానని తెలిపారు. ఎన్నికల ముందు మా ఇంటికి వచ్చిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు అధికారం తన చేతిలో ఉన్నా ఎందుకు న్యాయం చేయలేకపోతున్నారని నిలదీశారు ఈ ప్రభుత్వంలో ఆడ పిల్లలకు రక్షణ లేదని.. రాత్రి 7 అయితే ఆడపిల్లలు భయపడుతున్నారన్నారు. గత ప్రభుత్వం ప్రీతి కేసును సీబీఐకి అప్పగిస్తూ జీవో జారీ చేసింది. అంతేకాకుండా ప్రీతి కుటుంబానికి రూ.8 లక్షల నగదు, 5 సెంట్ల ఇంటి స్థలం, 5 ఎకరాల వ్యవసాయ భూమి, తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చింది. అయితే సీబీఐ విచారణకు ముందుకు రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించామన్నారు. ప్రీతి కేసును ఎన్నికల్లో ఉపయోగించుకున్న పవన్ కళ్యాణ్ ఆ తర్వాత పట్టించుకోలేదు. గిరిజనుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని. ప్రీతి బాయికి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులని వెంటనే ఉరిశిక్ష వేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గిరిజన నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, ఉపాధ్యక్షులు రాం బాలాజీ నాయక్, మాల మహానాడు అధ్యక్షులు సాంబశివుడు బిలావత్ శంకర్ నాయక్, విక్రమ్ సింహ నాయక్, జిపిఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుధాకర్ నాయక్, హనుమంతు నాయక్ స్వామి నాయక్, ప్రీతి, తండ్రి రాజు నాయక్, కటారి క ృష?, బాల నాయక్, జనార్దన్ నాయక్, రాముడు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో అధికారుల చెలగాటం..




కోసిగి, సెప్టెంబర్ - 01 (పల్లె వెలుగు): మండల కేంద్రంలో సాతనూరు కొట్టాల గ్రామంలో విద్యార్థుల చదువులనే కాదు వారి ప్రాణాలను కూడా గాలి కి వదిలేశారు. అధికారులు, శిథిలావస్థ స్థితికి చేరిన, ఒక ఇనుప రాడు సహాయం తో నిలిచిన భవనంలో విద్యార్థుల కు చదువులు చెబుతూ కాలక్షేపం చేస్తున్నారు. అధికారులు. ఆ భవనంలో వరండాలో దాదాపు 5 అడుగుల చుట్టు కొలత గల విస్తీర?ం పై కప్పు ఒక్క సరిగా కూలిపోయింది. అద ృష్టం కొద్దీ అది ఆదివారం కావడంతో విద్యార్థులకు ప్రాణపాయం తప్పింది. గ్రామస్తులు విద్య కమిటీ చైర్మన్ రవి కుమార్ ఆధ్వర్యంలో గతంలో తమ సొంత ఖర్చులతో పై పాఠశాల లోపలి భాగంలో పైకప్పులను రిపేరు చేయించుకున్నారు. అయినప్పటికీ అధికారుల్లో మాత్రం చలనం రాలేదు. ఇప్పటికీ 15 సంవత్సరాలుగా విద్య కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహాయంతో ప్రతి సంవత్సరం ఉన్నత అధికారులకు తమ గ్రామం లో పాఠశాలను రిపేర్ చేయించాలని వినతులు చేస్తున్నప్పటికీ అవి గాలికి పోయే కాగితాలు గాని మిగిలిపోయాయి. మారుమూల ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలను అడిగేనాథుడే లేక ప్రమాదకర స్థితిలో ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని భయంతో బిక్కుబిక్కుమంటూ విద్యార్థుల చదువులు సాగిస్తున్న తీరుకు ఇదే నిదర్శనం. ఈ విషయమై మండల ఎంఈఓ శ్రీనివాసను వివరణ కోరగా పాఠశాలను ఈరోజు పరిశీలించానని, గతంలో జరిగిన విషయాలు తన ద ృష్టికి రాలేదని జరిగిన సంఘటనపై ఉన్నత అధికారులకు, మండల ఎమ్మార్వో, ఎంపీడీవో , జిల్లా విద్య అధికారికి తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉల్లి ధర 3000 రూపాయలు..



కోసిగి, సెప్టెంబర్ - 01 (పల్లె వెలుగు): ఉల్లి పంటను క్వింటాల మూడు వేల రూపాయల ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేసి ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఆధ్వర్యంలో సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదోని డివిజన్లో దాదాపు 7 ఎకరాల్లో రైతులు ఉల్లి పంట సాగు చేశారని ఉల్లి పంట సాగుకు ప్రతి రైతు ఎకరాకు 50 వేల నుండి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని అధిక వర్షాల వల్ల ఉల్లికి కుళ్ళు తెగులు సోకి దిగుబడి తగ్గిందని కాస్తో కూస్తో వచ్చిన పంటకు కూడా మార్కెట్లో ధర లేకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు వచ్చే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది రైతులు ఉల్లి పంటను పొలాల్లోనే దున్ని వేస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎకరాకు 50,000 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని అదేవిధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మల్లయ్య పెద్ద కడుబూరు మండల నాయకులు తిక్కన్న కోసిగి మండల నాయకులు రాముడు వీరేష్ రైతులు ప్రకాష్ గోవిందు శ్రీనివాసులు ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## నీటి కాలువలో పడి వ్యక్తి మ ృతి.



మహానంది, పల్లె వెలుగు మహానంది క్షేత్రపరిధిలో నీటి కాలువలో పడి వ్యక్తి ప్రమాదవశాత్తు మ ృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సోమవారం బనగానపల్లి తాలూకా ఇల్లూరి కొత్తపేట గ్రామానికి చెందిన చింతకుంట్ల సుంకన్న సోదరి సుబ్బలక్ష్మమ్మను చూసేందుకు క్షేత్రానికి వచ్చారు.కరివెన సత్రం వద్ద గల కాలువలో పడి మ ృతి చెందాడని స్థానికులు తెలిపారు. కాలవలో పడటంతో మూర్ఛ వ్యాధి రావడంతో అక్కడికక్కడే మ ృతి చెందినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహానందీశ్వరుని సన్నిధిలో అడిషనల్ ఎస్పీ పూజలు.



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల అడిషనల్ ఎస్పీ ఎన్. యుగంధర్ బాబు కుటుంబ సమేతంగా సోమవారం పూజలు నిర్వహించారు. వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గ్రామ ప్రజలు సంచార వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి... డాక్టర్ బాబు

రుద్రవరం. పల్లె వెలుగు : గ్రామ ప్రజలు సంచార వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాబు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సోమవారం రుద్రవరం మండల కేంద్రంలోని మొదటి సచివాలయంలో సంచార చికిత్స కార్యక్రమం లో భాగంగా దీరెకాలిక వ్యాధులతో బాధపడుతూ ఉన్న బిపి, షుగర్, ఆస్తమా, కీళ్ల నొప్పులు వంటి వ్యాధులకు చికిత్స అందించి మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం స్థానిక కేజీబీవీ స్కూల్ సందర్శించి స్కూల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ సందరరేగా విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, రక్తహీనత, పౌష్టికాహారం గురించి మరియు అంటువ్యాధుల కు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించామన్నారు. అంతేకాకుండా విద్యార్థులు అకస్మాత్తుగా జ్వరం, విరేచనాలు, వాంతులు, దగ్గు, ఆయాసం లాంటి లక్షణాలు కలిగి ఉంటే వీలైనంత త్వరగా రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సందర్శించి వెంటనే చికిత్స తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా స్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ను ఆయన తనిఖీ చేసి త్రాగునీటిని కూడా పరిశీలించామన్నారు. మరియు వంటగదిని పరిసరాలను కూడా పరిశీలించామని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, ఆరోగ్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి హరిప్రియ, ఏఎన్ఎం లక్ష్మీదేవి, 104 డేటా ఎంట్రీ ప్రశాంత్ పాల్గొన్నారు.



## నంద్యాల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాల రైల్వే సమస్యలు పరిష్కరించండి.



**దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజనల్ అధికారిణి సుధేష్ట సేన్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ లెటర్ అందజేత.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను అవసరమైన చర్య కోసం సోమవారం నంద్యాల రైల్వే స్టేషన్ లో జోనల్ రైల్వే యూజర్ కన్సల్టేటేవ్ కమిటీ మెంబర్ ఎ. వెంకటరంగయ్య గుంటూరు రైల్వే డి ఆర్ ఎం సుధేష్టసేన్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ లెటర్ అందజేశారు.

**ఈ సందర్భంగా వెంకటరంగయ్య మాట్లాడుతూ** నంద్యాల వద్ద ప్లాట్‌ఫారమ్‌లు 4 %ड% 5 నిర్మాణం చేపట్టాలని, గతంలో మంజూరు చేయబడిన ప్లాట్‌ఫారమ్‌లు 4 %ड% 5, ప్రణాళిక నుండి తొలగించబడినట్లు తెలుస్తోందని, ప్రస్తుతం, నంద్యాల-కర్నూలు, నంద్యాల-రేణిగుంట రైళ్లు రెండూ ఒకే ప్లాట్‌ఫారమ్‌పై నడపబడుతున్నాయని, రెండు రైళ్లు ఒకే విధమైన ఆక ృతులను కలిగి ఉండటం వలన ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం, గందరగోళం ఏర్పడుతోందని, రైలు కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ప్రయాణీకుల సజావుగా ప్రయాణించడానికి వీలుగా, నంద్యాల వద్ద జరుగుతున్న డబ్లింగ్ పనులలో భాగంగా ప్లాట్‌ఫారమ్‌లు 4 %ड% 5 నిర్మాణాన్ని చేర్చాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభ్యర్థించారన్నారు.నంద్యాల నూనెపల్లి వద్ద రోడ్డు కింద వంతెన (ఆర్ యు బి) నిర్మాణం చేయాలని, ముందుగా మంజూరు చేసినప్పటికీ, నూనెపల్లి వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేదని, ఇది ప్రజల దీరెకాల డిమాండ్‌గా కొనసాగుతోందన్నారు. ఈ ప్రాజెక్టును వీలైనంత త్వరగా వేగవంతం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.నంద్యాల రైల్వే స్టేషన్‌లో ఎస్కలేటర్ల ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీ, వ ృద్ధుల అవసరాల ద ృష్ట్యా, ప్రయాణీకుల సౌకర్యవంతమైన కదలికకు నంద్యాల స్టేషన్‌లో ఎస్కలేటర్ల ఏర్పాటు చాలా అవసరం అన్నారు.స్థిరమైన లైన్లు, కోచింగ్ స్టేషన్‌గా మార్పిడి చేయాలని, నంద్యాలలో రైళ్ల పార్కింగ్ కోసం స్థిరమైన లైన్లు నిర్మించాలని, స్టేషన్‌ను కోచింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, ప్రస్తుతం ఉన్న వస్తువుల సంబంధిత కార్యకలాపాలను నందిపల్లికి మార్చవచ్చు, తద్వారా నంద్యాల స్టేషన్‌లో రద్దీ తగ్గుతుందని, ప్రయాణీకులకు అనుకూలంగా ఉంటుందని వెంకటరంగయ్య అన్నారు. స్థానభ్రంశం చెందిన విక్రేతల కోసం వాణిజ్య సముదాయం నిర్మించాలని, స్టేషన్‌లోని దుకాణాల తొలగింపు ఫలితంగా చాలా మంది చిన్న వ్యాపారులు తమ జీవనోపాధిని కోల్పోయారని, దీనిని పరిష్కరించడానికి, ఎంపీ నిధులతో ఇక్కడ ఒక వాణిజ్య సముదాయాన్ని నిర్మించేందుకు అవకాశం కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని అన్నారు. కర్నూల్ కాన్సంషన్ సెంటర్, నియర్ మారుతీ హోమ్స్, బాలాజీ నగర్, సంతోష్ నగర్, %ఖబతీఅశీశ్రీ-518006ాష్ట్ర: o0 85182 22333 .ఇన్ అన్నారు. స్టేషన్ ప్రాంగణంలో సేవలను అందించడం ద్వారా ప్రభావితమైన విక్రేతలకు పునరావాసం కల్పించడంతోపాటు ప్రయాణీకులకు మెరుగైన సేవలందించవచ్చు అని, నంద్యాల, పరిసర ప్రాంతాల ప్రజల విస్త ృత ప్రయోజనాల ద ృష్ట్యా ఈ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడానికి మీరు జోక్యం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని వెంకటరంగయ్య ఎంపీ లెటర్ ద్వారా వివరించారు. దీంతో గుంటూరు రైల్వే డీ ఆర్ ఎం స్పందిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా, ఎక్స్ లెటర్ మంజూరు అయింది, నంద్యాల రైల్వే స్టేషన్ లోని ట్రాన్స్ ఫోర్ట్ ప్లాట్ ఫారంను సమీపంలోని నందిపల్లె రైల్వే స్టేషన్ ను త్వరలో మార్పు చేస్తాం, నూనెపల్లి అండర్ రైల్వే ఫాస్ రోడ్డుకు భూసమస్య ఉంది, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే నిర్మాణం చేస్తాం, ఆధునిక రైల్వే స్టేషన్ గా నంద్యాల రైల్వే స్టేషన్ ను తీర్చిదిడదేందుకు పనులు జరుగుతున్నాయని వెంకటరంగయ్యకు హామీ ఇచ్చారు.

## రాష్ట్ర సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం
## టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్



నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 1 నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,మాజీ అధ్యక్షులు భార్గవ్,గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు లు పాల్గొని కొత్తగా మంజూరైనా పింఛన్ లను అలాగే వితంతులకు,వ ృద్ధులు,వికలాంగులకు పింఛను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వం అని అధికారం లోకి వచ్చిన వెంటనే నాలుగు వేలు పింఛన్ ఇంటింటికి వెళ్లి ఇస్తున్నారని రాష్ట్ర సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,మాజీ సర్పంచ్ బాలరాజు,వెంకటేష్ గౌడ్,కడుబూరి,మంత్రికి రాజు,పంచాయతీ సెక్రటరీ రవి,సచివాలయం సిబ్బంది అనిత,ఎంపిఈఓ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ టిడిపి - నాయకులు

నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 1 నందవరం మండలంలో వివిధ గ్రామంలో వికలాంగులకు పింఛన్ పంపిణీ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు కే చెందింది అని తెలుగుదేశం పార్టీ నందవరం మండల అధ్యక్షుడు కాశీం వలి అన్నారునవ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం,ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సోమవారంఇంటింటికీ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నందవరం మండలంలో నదికైరవాడి మరియు ఇబ్రాహీంపురం గ్రామంలో పింఛన్ పంపిణీ చేశాను ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చిన్న రాముడు గారు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ రామక ృషా?రెడ్డి ,ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు వీరేష్ సత్య రెడ్డి , శంకరమ్మ , చంద్రశేఖర్ రెడ్డి ,బజారి గారు,నర్సింహులు సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రైవేయిట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టుల కుటుంబాలకు రాయితీపై వైద్యం అందించాలి.

### జిల్లా కలెక్టర్ కు టిఎస్ జేయు వినతి.

**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్ట్ కుటుంబాలకు జిల్లాలోని అన్ని ప్రైవేటు,కార్పోరేట్ ఆస్పత్రులు,డయోగ్నస్టిక్స్ సెంటర్ లలో 50శాతం రాయితీ పై వైద్య సేవలు అందించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ టిఎస్ జేయు(తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్) జిల్లా నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందరరేగా టిఎస్ జెయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్ లు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రింట్స్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తూ అహర్నిశలు ప్రజాసేవకు పాటుపడుతున్నారని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమం,అభివ ృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం,ప్రజా సమస్యలు అధికారుల ద ృష్టికి తీసుకువెళ్తూ పరిష్కరించేందుకు అలుపెరుగని క ృషి చేస్తున్నారని తెలియజేశారు.ఈ సందరరేలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే చాలా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ కుటుంబానికి జయశంకర్ భూపాలపల్లిలోని అన్ని ప్రైవేటు,కార్పోరేట్ ఆస్పత్రులతో పాటు డయోగ్నస్టిక్స్ సెంటర్లలో 50%శాతం రాయితీతో వైద్య సేవలు అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ తరుపున కలెక్టర్ కు విన్నవించుకోవడం జరిగిందని వారు తెలిపారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు జిల్లా ఉపాధ్యక్షులు వలి,గట్టు రవీందర్,జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి,బొచ్చు భూపాల్,బొల్లెపెల్లి జగన్,మారపెల్లి చంద్రమౌళి,యాంసాని రాజు,ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్, జోడు ప్రదీప్,క్యాతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో చేతుల మీద పెన్షన్ల పంపిణీ.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని ఆయా గ్రామాలలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోటకొండ, ఎల్లావత్తుల , చిన్న కంబలూరు గ్రామ సచివాలయాలలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి పర్యటించి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలం నకు మొత్తం పెన్షన్లు 6170 గాను ఇప్పటివరకు 5529 పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఇంకా పెన్షన్లు పంపిణీ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 90% పెన్షన్లు పంపిణీ పూర్తి అయినట్లు ఆమె తెలిపారు.

# మాజీ సీఎం వైఎస్ జగనన్న ను కలిసిన దొర్నిపాటి ఇజాజ్:



**శిరివెళ్ళ: పల్లె వెలుగు– (పులివెందుల) :** మండల కేంద్రంలోని వైసీపీ యూత్ నేత, ధోర్నిపాటి రఫీ కుమారుడు దొర్నిపాటి ఇజాజ్ ఆళ్ళగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల భీజేంద్రరెడ్డి వెంటవెల్లి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు పులి వెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి ని సోమవారం కలిశారు. ఈ సందరరేగా దొర్నిపాడు ఇజాజ్ మాట్లాడుతూ మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలకు హాజరు కావడం జరిగిందని ఈ నేపథ్యంలో పులివెందల లోని వైయస్సార్ నివాసంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శిరివెళ్లలోని పార్టీ పరిస్థితి గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే గంగుల నాని వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఇతర నాయకులకు దొర్నిపాటి ఇజాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జాతీయ అవార్డు అందుకున్న జన్నె యుగేందర్..

### మారుమూల చిట్యాల మండలం నుండి జాతీయస్థాయి అవార్డు తీసుకోవడంతో అభినందిస్తున్న మండల ప్రజలు



**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండల కేంద్రానికి చెందిన జన్నె యుగేందర్ భారతీయ సూర్తి సేవ రత్న నేషనల్ అవార్డును ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్, సినిమా రంగానికి చెందిన సీనియర్ హాస్యనటులు జనార్ధన్ రావు (జెన్నీ) చేతుల మీదుగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో జరిగిన జాతీయ సమావేశంలో ఈ అవార్డు అందుకున్నట్లు జన్నె యుగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందరరేగా అవార్డు గ్రహీత జన్నె యుగేందర్ మాట్లాడుతూ కళా రంగంలో విశిష్ట సేవలు అందించడం, అంటరానితనం, కుటుంబ నియంత్రణ, విద్య వైద్యం, సేంద్రియ వ్యవసాయం, నిరక్షరాస్యత, ఆడపిల్లల పైన వివక్ష,, బ ృహనా హత్యలు, ఆశ, ఎయిడ్స్ మొదలగు అంశాల మీద పాటలు ,నాటకాల ద్వారా ప్రజలను చైతన్యపరిచే కళాజాత కార్యక్రమాలు చేయడం జరిగింది.కరోనా సమయంలో స్వఛరేదంగా యుగేందర్ కళాబ ృందం ద్వారా కరోనా పైన అవగాహన కల్పించడం జరిగింది.రవీంద్రభారతిలో నాటకాల ప్రదర్శలు షార్ట్ ఫిలిమ్స్ అలాగే మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆట పాటలతో ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ రావడం కోసం తన వంతు పాత్ర పోషించడం జరిగింది.అలాగే అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను, భావ జాలాన్ని , ముందుకు తీసుకుపోవడంలో చేసిన క ృషి ఎనలేనిది వివిద సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గోని రాష్ట్ర సాదనలో తనదైన ప్రతిభ కనపర్చడం,గుర్తించి భారతీయ సూర్తి సేవారత్న నేషనల్ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు.ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.మారుమూల చిట్యాల మండలం నుండి జాతీయ స్థాయి అవార్డును తీసుకోవడం పట్ల మండల ప్రజలు జన్నె యుగేందర్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు:రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్



**హైదరాబాద్ సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో గల పలు గణేష్ మండపాలను దర్శించుకుని గణనాధుల ప్రత్యేక పూజా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఎం నగేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం గణేష్ మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆ గణనాథుని దీవెనలు ఎల్లవేళలా ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు వారు తెలపడం జరిగింది.

# మహానందిలో 7న ఆలయాల మూసివేత



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 7వ తేదీన మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 8వ తేదీ తెల్లవారుజాము 4.30 గంటల వరకు ఆలయాలను మూసివేస్తున్నామని ఈవో ఎన్ .శ్రీనివాస రెడ్డి,వేదపండితులు రవిశంకరఅవధాని తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ 7వ తేదీన చంద్రగ్రహణం కారణంగా అన్ని రకాల ఆలయాలు మూసివేసి వేయడం జరుగుతుందని,భక్తులకు దైవదర్శనం ఉండదన్నారు.గ్రహణం అనంతరం ఆలయశుద్ధి, సంప్రోక్షణలు, ప్రాతఃకాల ఆరాధనలు నిర్వహిస్తామన్నారు. తర్వాత ఉదయం 6.30 గంటల నుంచి వైదిక కమిటీ సూచనల ప్రకారం భక్తులకు యథావిధిగా దర్శనాలు, పూజలు ఉంటాయన్నారు. ఈ విషయాన్ని భక్తులు తెలుసుకొని దేవస్థానం వారికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కోటగుళ్ళ లో ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ప్రత్యేక పూజలు





**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరిగేషన్ ఈఈ గ పూర్తిస్థాయి పదోన్నతి పొందిన ఆయన మొదట స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందరరేగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# కోట గుళ్ళ గణపేశ్వరుడికి కరెన్సీ మాలల అలంకరణ



**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గణపేశ్వరునికి వినాయక చవితి నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని నూతన కరెన్సీ మాలలతో సోమవారం ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడాది వినాయక నవరాత్రులను పురస్కరించుకొని కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కరెన్సీ మాలలతో అలంకరణ చేయడం ఆనవాయితీగా వస్తుంది. గణపతి నవరాత్రులతో పాటు సోమవారం పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కరెన్సీ మాలలతో అలంకరించిన గణపేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందరరేగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ పెన్షన్ల ను పంపిణీ చేస్తాం:

### 106 బూత్ కో కన్వీనర్: నంద్యాల అబూబకార్ సిద్దిక్:



**శిరివెళ్ళ:– పల్లె వెలుగు** మండల కేంద్రంలోని స్థానిక 106వ బూత్,14 వార్డులో సెప్టెంబర్ 1వ తేదీన ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని 106 బూత్ కో కన్వీనర్ నంద్యాల అబూబకార్ సిద్దిక్ అన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అర్హులైన వారందరికీ ఇంటి దగ్గరికి వెళ్లి సచివాలయం సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేశామన్నారు. తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో4వ సచివాలయం బిఎల్ ఓ , టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానగరంలో గణపతి లడ్డు కైవసం చేసుకున్న మెర్వ చిన్న నరసింహారెడ్డి.




**శిరివెళ్ళ :– (హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో శిరివెళ్ళ మండలం కామినేని పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి గణపతి లడ్డును అధిక వేలం పాటలో కైవసం చేసుకున్నారు. మహానగరంలోని బీరంగూడ లో కొలువుదీరిన గణనాధునికి ఐదు రోజులపాటు విశేష పూజలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చివరి రోజైన నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గణపతి లడ్డును గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బహిరంగ వేలంపాట నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన ఈ వేలం పాటలో 26 వేల రూపాయలు అధిక పాట పాడి లడ్డూను కైవసం చేసుకుని బీరంగూడ లోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సర్పంచ్ మేరువ చిన్న నరసింహారెడ్డి వెన్నుదన్నుగా నిలిచారు. ఈ సందరరేగా బీరంగూడలోని కాలనీ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మేరువ చిన్న నరసింహారెడ్డి గారిని మరియు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



### మత్స్యశాఖను మరింత అభివ ృద్ధి చేస్తాం మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్

**హైదరాబాద్ సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ ఇందిరా మహిళా శక్తి, మత్స్యశాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నీలి విప్లవ పథకం కింద సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమం సోమవారం ప్రజాభవన్‌లో ఘనంగా నిర్వహించబడింది.ఈ సందరరేగా లబ్ధిదారులైన మహిళలకు చేపల విక్రయ వాహనాలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అందజేశారు. ఉప ముఖ్యమంత్రి విక్రమార్క మాట్లాడుతూ..కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ప్రజల మధ్యే ఉండి వారి అభివ ృద్ధి కోసం ఎల్లప్పుడూ క ృషి చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ సేవలు అభినందనీయమైనవి అని పేర్కొన్నారు.రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి డా:వాకిటి శ్రీహరి ముదిరాజ్ మాట్లాడుతూ..తెలంగాణలో చేపల ఉత్పత్తిని విస్త ృతంగా పెంచి, ఇతర రాష్ట్రాలకు మాత్రమే కాకుండా విదేశాలకు కూడా ఎగుమతి చేసే స్థాయికి మత్స్యశాఖను తీసుకువెళ్లడం మా లక్ష్యం. ఈ దిశగా మహిళల సాధికారతకు, మత్స్యకారుల అభివ ృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,మత్స్యశాఖ ఉన్నతాధికారులు, లబ్ధిదారులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# వికలాంగులకు పింఛన్లు పంపిణీ గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న



**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 1** నందవరం మండలం కనకవీడు గ్రామంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కనకవీడు గ్రామంలో వికలాంగులు పింఛన్లు గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పోయిన పింఛన్లను తిరిగి పింఛన్లు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కింది వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు డబ్బా ఈరన్న అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ రఘువీరా, హనుమంతు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ప్రాజెక్ట్ పై అవినీతి బురద జలుతున్న కాంగ్రెస్ పార్టీ





## పీఎం మోడీ,ఆంధ్ర సీఎం చంద్రబాబు తొత్తుగా రేవంత్ రెడ్డి వ్యవహారిస్తున్నారు మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆదేశాలతో పాలు,గోదావరి జలాలతో అమరవీరుల స్థూపానికి అభిషేకం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యం లో జయశంకర్ జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం మరియు గోదావరి జలాలతో అభిషేకం నిర్వహించి అనంతరం ప్రో.జయశంకర్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన భూపాలపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు, టిబిజికేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా చూస్తున్నారని ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు భారీగా చేరి నిరసన తెలపడం జరిగింది.కాళేశ్వరం ప్రాజెక్టు పై ప్రభుత్వ కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేయండం జరిగింది.తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రపంచంలోనే గొప్పగా చెప్పుకునే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు.కానీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్ర సీఎం చంద్రబాబుకు తొత్తుగా మారి ఇక్కడి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై బురదజలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థిని అశ్విని జ్ఞాపకార్థం అన్నదానం

### మొదటి వర్ధంతి సందర్భంగా నివాళులు



**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** మోడల్ పాఠశాల పూర్వ విద్యార్థిని కట్కూరి అశ్విని జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి.శ్రీనివాస్ రాధిక దంపతులు సోమవారం గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అశ్విని చిత్ర పటం వద్ద నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విడిది నేని.అశోక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సిరిగినేని.బాబురావు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల.మల్లికార్జున్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.చోటే మియా, మాజీ జెడ్పిటిసి ముత్యాల.రాజయ్య, పింగిలి.సాధన్ రెడ్డి,సుంకరి.సుధాకర్ రెడ్డి,కసిరెడ్డి.వెంకటరమణారెడ్డి, ఓరుగంటి.కృష? గౌడ్,పెండ్యాల.వెంకటేష్ ముదిరాజ్ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతి,ఓదాకర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పదవి బాధ్యతలు స్వీకరించిన బసవ ప్రసాద్



**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** ఇరిగేషన్ డివిజన్-1 డిఈగా విధులు నిర్వహిస్తూ ఇంఛార్జి ఈఈగా కొనసాగుతున్న బసవ ప్రసాద్ కు పదోన్నతి కల్పిస్తూ ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు.ఆ ఉత్తర్వుల మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పదవి బాధ్యతలు స్వీకరించిన బసవ.ప్రసాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్నీ అందజేశారు.ఈ సందర్బంగా బసవ ప్రసాద్ కు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసి, భవిష్యత్తు కార్యక్రమాలలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి టీ.ఎస్.జే.యు నేతల పరామర్శ

**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఓ పత్రిక ఆర్సీ ఇంచార్జ్ ఎలుకటి సదానందం తండ్రి పోశయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని టేకుమట్ల మండలం ఆశిరెడ్డిపల్లిలో సోమవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ( ఎన్.యు.జే.ఐ ) నేతలు పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తడక సుధాకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి కడప రవి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మారపల్లి చంద్రమౌళి జోడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 01, పల్లె వెలుగు** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 5వ వార్డు సాయి కుంట కాలనీవాసులు తమ కాలనీలో కోతుల బెడద అధికంగా ఉందని, పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామానికి చెందిన మండ రాయమల్లు, మండ శ్రీనివాస్ లు తాము నివసిస్తున్న ఇంటికి సంబంధించి అసెస్మెంట్ రికార్డులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కామెర లక్ష్మి తాను గతంలో సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా 50 శాతంతో ధ్రువపత్రం మంజూరు చేసినందున దివ్యాంగ పింఛన్ రాలేదని, పింఛన్ రిజెక్ట్ అయిన వివరాలను తొలగించి భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన పుప్పాల సంతోష్ గతంలో తన నాయనమ్మ పట్టాదారుల నుండి సాదా బైనమా ద్వారా భూమి కొనుగోలు చేసిందని, ఇట్టి భూమికి సంబంధించి తమకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామానికి చెందిన పిట్టల సునంద తాను వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ జీవిస్తున్నానని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో తన పేరు ఉందని, కానీ తాను ఏ విధమైన లబ్ధి పొందలేదని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం గ్రౌండ్ బస్తీకి చెందిన కుక్కల అనసూయ తాను తన తల్లితో కలిసి ఉంటున్నానని, ప్రభుత్వ పథకాలలో కంప్యూటర్, కుట్టు మిషన్ ఇతర రంగాలలో శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం సుద్దాల గ్రామానికి చెందిన రామగిరి కిష్టయ్య ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు వచ్చిందని, కానీ ఇల్లు మంజూరు కాలేదని, అనాధ అయిన తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం శ్రీపతి నగర్ కు చెందిన సముద్రాల సుజాత దివ్యాంగురాలిని అయిన తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన దగ్గుల వేణు తమ భూమిని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేసేందుకు రైల్వే ట్రాక్ నిర్మాణం కొరకు తీసుకోవడం జరిగిందని, ఈ సందర్భంలో ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, జీవన ఆధారమైన భూమిని కోల్పోయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దళిత సంఘాల ప్రతినిధులు బొజ్జ శరత్, నక్క శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ లు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి, ఆత్మ గౌరవాన్ని కాపాడడం కొరకు ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల అభ్యర్థనలు,ఫిర్యాదులను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలి :జిల్లా ఎస్పీ



**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ప్రజలతో సమావేశమై, వారు వినిపించిన సమస్యలు, ఫిర్యాదులను శ్రద్ధగా ఆరా తీశారు.ప్రజల అభ్యర్థనలు, ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే పంపిస్తూ, త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా పరిగణించి, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదివాస్ ప్రధాన లక్ష్యమని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఇచ్చిన ప్రతి దరఖాస్తును నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖాధికారులు జాగ్రత్తగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియచేస్తూ దరఖాస్తులు ఇస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజలు చేసిన వినతులను కేవలం నమోదు చేయడం కాకుండా వాటిని శాశ్వత పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.దరఖాస్తులు పరిష్కారం కాకుండా ఎక్కువకాలం పెండింగ్‌లో ఉంచితే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి దరఖాస్తుకు సమాధానం ఇవ్వడం, అవసరమైన సమాచారం ప్రజలకు అందించడం, సమస్య పరిష్కారం దిశగా స్పష్టమైన రిపోర్టులు సమర్పించడం ప్రతి అధికారి యొక్క బాధ్యత అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న పనులను నాణ్యతతో త్వరితగతిన గుత్తేదార్లతో పూర్తి చేయాలి :మంత్రి సీతక్క



**భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి:** హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని పంచాయతీ రాజ్ శాఖ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి.అనసూయ(సీతక్క),భూపాలపల్లి,పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు,రేవూరి ప్రకాష్ రెడ్డి,పీఆర్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో భూపాలపల్లి,పరకాల నియోజకవర్గాలల్లో జరుగుతున్న రోడ్లు,వంతెనలపై అభివృద్ధి పనులపై చర్చించారు.పెండింగ్ లో ఉన్న పనులను నాణ్యతతో త్వరితగతిన గుత్తేదార్లతో పూర్తి చేయించాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.



పల్లె వెలుగు
మంగళవారం 02-09 -2025

## ఘనంగా కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ. ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు



వెల్దండ :సెప్టెంబర్ 01 (పల్లె వెలుగు దినపత్రిక) నాగర్ కర్నూల్ జిల్లావెల్దండ కేంద్రంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ. ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంజీవ్ కుమార్ యాదవ్ గ్రామస్థాయి నుంచి అంచలంచలుగా ఎదుగుతున్న యువ నాయకుడిని యువకులు అంతా ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , సంజీవ్ కుమార్ యాదవ్ గార్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర అధ్యక్షులు బచ్చు రామకృష?, మాజీ జెడ్పిటిసి వావిళ్ళ వెంకటమ్మ, మాజీ ఎంపీపీ జయప్రకాష్, జియాగూడ కమేల అధ్యక్షుడు చిన్న జంగయ్య యాదవ్, మండలి శ్రీనివాస్ యాదవ్, అలీ, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ కీలక నిర్ణయం.. డ్రైవర్లు ఫోన్లు వాడకంపై నిషేధం



హైదరాబాద్, సెప్టెంబర్ 01 పల్లె వెలుగు దినపత్రిక:ఆర్టీసీ కీలక నిర?యం.. డ్రైవర్లు ఫోన్లు వాడకంపై నిషేధం తెలంగాణ : ప్రయాణికుల భద్రతను మరింత పటిష'ం చేసే దిశగా తెలంగాణ ఆర్టీసీ కీలక నిర?యం తీసుకుంది. బస్సు నడిపే సమయంలో డ్రైవర్లు సెల్ ఫోన్లు వినియోగించడాన్ని నిషేధించాలని నిర?యించింది. ఈ మేరకు నేటి (సెప్టెంబర్ 1) నుంచి పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేయనుంది. ఎంపిక చేసిన 11 డిపోల పరిధిలో ఈ విధానం ప్రయోగాత్మకంగా అమలవుతుంది. గ్రేటర్ జోన్‌లోని ఫరూక్‌నగర్, కూకట్‌పల్లి డిపోలు ఈ జాబితాలో ఉన్నాయి.

## 50శాతం సీలింగ్ విధానాన్ని ఎత్తివేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కడిది ఆ హక్కు ఉంటేమరి ఎందుకు ఇన్నాళ్లు కాలయాపన చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన

### రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్



కల్వకుర్తి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు దినపత్రిక:కల్వకుర్తి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయా యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత 42శాతం రిజర్వేషన్ల పేరిట రోజుకో ఎతుగడతో రాజకీయం చేయడం తప్ప బీసీ రిజర్వేషన్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రిజర్వేషన్లు అమలుపై 50శాతం సీలింగ్ విధానాన్ని ఎత్తివేసామని స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడానికి అడ్డంకులు తొలగిపోయాయని అసెంబ్లీలో ముఖ్యమంత్రి, ప్రకటిస్తే, అఖిలపక్ష నాయకులందరూ గవర్నర్ దగ్గరికి వస్తే రిజర్వేషన్ల అంశంపై మాట్లాడదామని మరో పక్క ప్రెస్ మీట్ పెట్టి బీసీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడటం బీసీలను దగా చేయడమేనని,రిజర్వేషన్ల పేరుతో బీసీల భావోద్వేగాలతో ఆడుకోవాలని చూస్తే సహించేది లేదని,బీసీలకు చట్టబద్ధతతో కూడుకున్న 42 శాతం రిజర్వేషన్లను అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వెల్దండలో ఘనంగా గణనాధునికి పూజలు

### పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి



వెల్దండ సెప్టెంబర్ 01 పల్లె వెలుగు దినపత్రిక : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో రంగనాయక స్వామి ఆలయం దగ్గర ఉన్న గణనాధుని మండపంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ డైరెక్టర్ మట్ట. వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, ఎన్నం. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో నియమ, నిబంధనలుపాటించాలి

### సిఐ విష్ణువర్ధన్ రెడ్డి



వెల్దండ సెప్టెంబర్ 01 పల్లె వెలుగు దినపత్రిక: నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ విష?వర్ధన్ రెడ్డి గారు మండలంలో. వినాయక నిమజ్జనం చేసే భక్తులందరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. నిమజ్జన సమయంలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి, డీజే లకు అనుమతి లేదు, గ్రామాలలో వీధుల్లో పెట్టే మిగతా విగ్రహాలతో పాటుగా ఒకేసారి వెళ్లకుండా ఒకరి తర్వాత ఒకరు పద్ధతులా వెళ్లాలన్నారు. ఊరేగింపు సమయంలో సమన్వయం పాటించి ఎటువంటి గొడవలు, అల్లర్లు జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

## బుగులోని జాతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

- బుగులోని గుట్టలను టూరిజం హబ్ గా చేస్తానన్న ఎమ్మెల్యే జీఎస్సార్...
- రూ.160 లక్షలతో మెట్ల మార్గం, రెయిలింగ్, కోనేరు నుండి గుట్టపైకి మంచి నీటి సరఫరా పనులు..



భూపాలపల్లి సెప్టెంబర్ 01 పల్లె వెలుగు ప్రతినిధి: నమ్మి కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసించే రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు గుట్టల్లో ఉన్న బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర అభివృద్ధి కొరకు అటవీ శాఖ నిధులు రూ.160 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇదివరకే జాతరకు వచ్చే అన్ని రోడ్లకు నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అట్టి పనులు గుత్తేదారు నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమేనన్నారు. పనులు మొత్తం త్వరితగతిన పూర్తి అయ్యేలా చూస్తానన్నారు. రూ.160 లక్షలతో మెట్లను విస్తరించడం, రెండు వైపులా రెయిలింగ్ ఏర్పాటు, భక్తులకు త్రాగునీటి కొరకు కోనేరు నుండి గుట్టపైకి మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని నిధుల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఆ నిధులు కూడా మంజూరు అయితే జాతర లో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంట పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.



## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

### ప్రజావాణికి 50 ఫిర్యాదులు.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 01(పల్లె వెలుగు ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 50 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ?ంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 09, భూ సమస్యలు 08, ఉపాధి కల్పనకు 05, పెన్షన్ 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పరివాహక మండలాలైన వాజేడు, వెంకటాపురం, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల పరిధిలోని గ్రామాల అధికారులు, ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఉదృతంగా పారుతున్న గోదావరి కారణంగా ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, ఈ నెల 6 తేదీ వరకు జిల్లా లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా లో చెరువులు, కుంటల వద్దకు ప్రజలు పశువులను మేతకు తీసుకుపోవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని, ప్రవహిస్తున్న నీటిలో ఈత కొట్టరాదని అన్నారు. జిల్లాలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు.వర్షాకాలం, వరదల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల లో ముగిసిన పి డి ఎస్ యు రాష్ట్ర విద్య, వైజ్ఞానిక,రాజకీయ శిక్షణ తరగతులు.

### పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్.




మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 01, పల్లె వెలుగు మంచిర్యాల జిల్లా కేంద్రంలో పి డి ఎస్ యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు30,31 తేదీలలో మార్క్స్ భవన్ లో రెండు రోజులపాటు పొలిటికల్ క్లాసులు నిర్వహించారు..ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్ మాట్లాడుతూ.... ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ శిక్షణ తరగతులు ప్రొఫెసర్లు బోధించడం జరిగిందనీ తెలిపారు. ప్రొఫెసర్లు మాట్లాడుతూ.... విద్యారంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులను ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో విఫలం అయిందని.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసి విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.ముగింపు సందర్భంగా భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని ఉద్యమాలను నిర్మించుకోవాలని అన్నారు.నాయకులకు విద్యారంగ సమస్యల పైన కొన్ని సూచనలు చేశారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలినీ,విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్మెంట్, స్కాలర్షిప్ 8500 కోట్లు తక్షణమే విడుదల చేయాలనీ,హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించి, ధరలకు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, తెలియజేశారు. అదేవిధంగాబెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలనీ,కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలనీ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాల%అఱ% వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు, జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, ఉపాధ్యక్షులు పి. సికిందర్, రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి టి. రాహుల్,జిల్లా నాయకులు కార్తీక్, గీత, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ 2.0 రీజినల్ రౌండ్ కి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరు.




మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 01, పల్లె వెలుగు హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని ప్రాంగణంలో ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ 2.0 రీజినల్ రౌండ్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించబడనుంది.దేశ భవిష్యత్తు నాయకత్వాన్ని తీర్చిదిద్దే ఆలోచనాధారులను స్వాగతిస్తూ ఈ సమావేశాలు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష? ముఖ్య అతిథిగా హాజరై, యువతను ఉద్దేశించి విలువైన సందేశం ఇచ్చారు. అలాగే పలువురు వ్యాపారవేత్తలు, నిపుణులు పాల్గొన్నారు.ఈ రెండు రోజుల సమావేశాల్లో యువత, నిపుణులు, నాయకులు కలిసి దేశ అభివృద్ధి, నాయకత్వం, కొత్త ఆలోచనలపై చర్చించనున్నారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష? మాట్లాడుతూ....విద్య ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం అని అన్నారు.దేశానికి ఏదో ఒకటి ఇవ్వాలనే ఆలోచనతోనే ఆధునాతన సాంకేతికతతో కొత్త ఆవిష్కరణలు తీసుకువస్తున్నామని చెప్పారు.గత రెండు సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. పార్లమెంట్‌లో చాలా మంది యువ నేతలు ఉన్నారని గుర్తు చేశారు.

## రహమత్ నగర్ డివిజన్ లో అభివృద్ధి పనుల శంకుస్థాపన.

### మంత్రి వివేక్ వెంకటస్వామి.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 01,పల్లె వెలుగు హైదరాబాద్, రహమత్ నగర్ డివిజన్‌లోని ఎస్ పి ఆర్ హిల్స్, కార్మిక నగర్ ప్రాంతాల్లో రూ.4.66 కోట్ల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు సహా 20 అభివృద్ధి పనులకు కార్మిక, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు, స్థానిక నేతలు సి.ఎన్.రెడ్డి, నవీన్ యాదవ్, భవాని శంకర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..."కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కాదు, పనులు చేస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పేపర్లలో సాంక్షన్ చూపించి ఓట్లు వేసుకున్నా, మేము నేడు నిజమైన అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నాం." అని అన్నారు."జూబ్లీహిల్స్ లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం. సన్నబియ్యం, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలతో కాంగ్రెస్ ప్రజల పక్షాన నిలుస్తుంది" అని తెలిపారు."కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు దోచుకుని ఫామ్ హౌస్‌లు కట్టుకుంది" అని విమర్శించారు."ఫేక్ ఓట్లు గుర్తించడం మీద దృష్టి పెట్టాలి. రాహుల్ గాంధీ చేపట్టిన వోట్ చోర్ కార్యక్రమానికి మద్దతుగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. "కృషా?నగర్‌లో కల్వర్ట్ సమస్య పరిష్కారానికి సీఎం తో మాట్లాడి నిధులు కేటాయింపజేస్తాను. జూబ్లీహిల్స్‌లో హై టెన్షన్ వైర్ల తొలగింపుకు కూడా చర్యలు జరుగుతున్నాయి" అని తెలిపారు.



# బండారుపల్లి రాళ్లవాగు బ్రిడ్జి వద్ద మరమ్మతులు చేపట్టాలి

## ఆర్టీసీ బస్సు సర్వీసును యధావిధిగా కొనసాగించాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 01(పల్లె వెలుగు ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి శివారులో గల రాళ్లవాగు బ్రిడ్జి ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి ఆర్టీసీ బస్సు యధావిధిగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ సోమవారం ములుగు కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో ఆర్టీసీ సేవలనుకొనసాగించాలని కోరుతూ కలెక్టర్ దివాకర టిఎస్ ఐఏఎస్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్ మాట్లాడుతూ ములుగు నుండి బండారుపల్లి బుద్ధారం మీదుగా పరకాలకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసులో ప్రతిరోజు వందలాదిమంది తమ గమ్యస్థానాలకుచేరుకుంటారని రాళ్లవాగు వద్ద నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఆర్టీసీ సర్వీసులను రద్దు చేశారన్నారు దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని,ఇదే అదనుగా ప్రైవేటు వాహనాలుదోచుకుంటున్నారని తెలిపారు ప్రస్తుతం బ్రిడ్జి పైనుంచి బస్సులు నడిచే పరిస్థితి లేకపోవడంతో పరకాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సుల ను వెంకటాపూర్ మండలం నర్సాపూర్ వరకే తీసుకువచ్చి ప్రయాణికులను వదిలి వెళుతున్నారని దీంతో ములుగు వైపు వచ్చేప్రయాణికులు ,చిరు




వ్యాపారులు, రైతులు, తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టి ఆర్టీసీ బస్సులను యధావిధిగా నడిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల అధ్యక్షుడు పులియాల తిరుపతి,కమిటీ సభ్యుడు ఎట్టవేణి రాము తదితరులు పాల్గొన్నారు.

# సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి



**- సకాలంలో యూరియా రైతులకు అందించాలని.**

**- ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా**

**- అనంతరం కలెక్టర్ కు పలు రైతుల సమస్యలపైవినతి పత్రం అందజేత**

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 01(పల్లె వెలుగు ) ములుగు జిల్లాలోని రైతాంగమునకు. యూరియా కొరత నివారించాలని. సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని. ములుగు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అనంతరం కార్యాలయం ముందు నిరసన ధర్నా. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా మాట్లాడుతూ. ములుగు జిల్లాలోని సన్నధాన్యం బోనస్ డబ్బులు సుమారు 33 వేల క్వింటాల డబ్బులు యాసంగి సందర్భంగా కొనుగోలు చేసిన సన్నధాన్యం బోనస్ డబ్బులు నాలుగు నెలలు గడిచిన. నేటి వరకు రైతులకు చెల్లించకుండా రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దగా చేస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం యూరియా పంపిణీ నిదర్శనం అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలని యూరియా కొరత సృష్టించి సకాలంలో రైతులకు యూరియా ఎరువులు అందించకుండా. ఆయా పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా. కనీస మద్దతు ధర చట్టం చేయకుండా. యూరియా కొరత సృష్టించి రైతులు వ్యవసాయాన్ని భూమిని వదిలిపెట్టేటట్టుగా వ్యవహరించి. రైతులను నిరాశకు గురిచేస్తూ మోసం చేస్తుందన్నారు. రైతులు ప్రకృతి దాడిని మరియు ప్రభుత్వ దాడినిఎదుర్కొంటూ. వ్యవసాయ రంగాన్ని ముందుకుతీసుకుపోతున్నారన్నారు. కావాలని బిజెపి ప్రభుత్వం కేవలం 11, వేల మెట్రిక్ టన్నులు మాత్రమే యూరియాను అందించి. ఆయా షాపుల్లో బ్లాక్ మార్కెట్ను సృష్టించి రైతులను దగా చేస్తుందన్నారు. కావున ములుగు జిల్లాలోని సన్నధాన్యం బోనస్ డబ్బులు యూరియాను కొరతను నివారించి రైతులను జిల్లా అధికారులు రాష్ట్ర కాంగ్రెస్




ప్రభుత్వం ఆదుకోవాలని లేనిచో స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెబుతారని ఆయా ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ నిరసన వినతిపత్రం కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు. బానోతు నారాయణ సింగ్ రాజు నాయక్. మంకిడి రమేష్. రవి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు ప్రచారాలపై కొనసాగుతున్న కాంగ్రెస్ పాలన

## కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి.

## - బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 01(పల్లె వెలుగు రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అసెంబ్లీలో కాళేశ్వరంపైన కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి తెలిపారు. ములుగు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులతో కలిసిదిష్టిబొమ్మ దగ్ధం తో పాటు ధర్నా రాస్తారోకోనిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కెసిఆర్ గారు సారథ్యంలో ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్ర అత్యున్నత చట్టం సభ ఆయన తెలంగాణ అసెంబ్లీలోని నాలుకోట్ల ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి కాలరాచాడని ఆమె తెలిపారు.పోరాటాలతో సాధించిన తెలంగాణ గడ్డపై ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్ర ప్రయోజనాల కోసం రేవంత్ ఆరాటపడడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. తెలంగాణకు వెన్నుపోటు పొడిచి ఏపీకి గోదావరి జిల్లాలను రాసి ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలు అసెంబ్లీ సాక్షిగా బట్టబయలు





అయ్యాయని అన్నారు. నిన్న అసెంబ్లీలో జరిగిందంతా తెలంగాణను బలిపెట్టి బనకచర్ల కోసం రేవంత్ ఆడిన బాగోతం తప్ప ఇంకోటి కాదు అని అన్నారు.కాళేశ్వరంపై సిపిఐ విచారణ అనేది ఒక పార్టీ పైన జరుగుతున్న దాడి కాదు మొత్తంగా తెలంగాణను ఏడారిగా మార్చే విద్రోహ చర్య భావిస్తున్నామని అన్నారు, ఒక వైపు రేవంత్ మరోవైపు బాబు ఇంకోవైపు మోడీ ముగ్గురు కలిసి తెలంగాణనుశాశ్వతంగా దెబ్బతీసే దుర్మార్గమైన కుట్రలు తెరతీశారని తెలిపారు. పాత బాస్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు నమ్మి ఓటేసిన తెలంగాణ ప్రజలకు బలి చేసేందుకు సిద్ధమైనరని అన్నారు. తెలంగాణ వరప్రదాయని కాలేశ్వరం ప్రాజెక్టును బలి చేసేందుకు బాబు తెరపైకి తెచ్చిన బనకచర్ల తోనే ఈ మొత్తం కుట్రలకు బీజం పడిందని తెలిపారు. ఒకవైపు బనకచర్ల ముప్పుతో పాటు ఇచ్చంపల్లి ని తెరపైకి తెచ్చి మొత్తంగా మేడిగడ్డను ముంచే కూతంత్రం చేస్తున్నారు. తెలంగాణ రైతుకు మరణ శాసనం రాయాలన్నది ముగ్గురు కలిసి ఆడుతున్న పన్నాగమని ఆమె అన్నారు.కాలేశ్వరం కమిషన్ నుంచి సిబిఐ విచారణ దాకా ప్రతి దాని వెనక మోడీ చంద్రబాబు రేవంత్ ఈ ముగ్గురు హస్తం ఉందని ఆమె తెలిపారు. ప్రియాంక గాంధీ సిబిఐ ఈడీలను ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూల్చడానికి వారిని వేదించడానికి మోడీకి వాడుకుంటున్నారని నిలదీయలేదా.అప్పుడు సిబిఐ తప్పు అయినప్పుడు ఇప్పుడు ఉప్పు ఎలా అవుతుందని ఆమెతెలిపారు.న్యాయస్థానాలపై నమ్మకం ఉందని కోర్టులో నిలబడి గోష్ నివేదిక రుచిగా చూపెట్టి బిఆర్ఎస్ ను దెబ్బతీయాలని చూస్తే పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ ప్రజలు ఊరుకోరని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులను హోల్ సేల్ వ్యాపారస్తులు ముందుకు వచ్చి ఆదుకోవాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

తాడేపల్లిగూడెంచీఫ్ బ్యూరో: సెప్టెంబర్ 1 పల్లె వెలుగు ఉల్లి రైతులను ఆదుకోవడానికి హోల్ సేల్ వ్యాపారస్తులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తాడేపల్లిగూడెం ఉల్లి మార్కెట్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఉల్లి నాణ్యతను స్వయంగా పరిశీలించి వ్యాపారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులను మానవతా దృక్పథంతో నష్టకాలంలో ఆదుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత మంచి ధరకు రైతుల నుంచి ఉల్లిపాయలు కొనుగోలు చేయాలని, రైతులను ఆదుకోవాల్సిన కనీస బాధ్యత వ్యాపారులపై ఉందని అన్నారు. కర్నూలు, నంద్యాల ఉల్లిపాయలు అకాల వర్షాలు కారణంగా కొంత దెబ్బతిన్నాయని, స్థానిక హోల్ సేల్ వ్యాపారులు గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలన్నారు. స్థానిక ప్రజలు సోలాపూర్, మహారాష్ట్ర ఉల్లిపాయలను ఎక్కువగా వాడటం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా వీటిని కూడా వినియోగించాలని, అలాగే ప్రైవేటు కళాశాలల, పాఠశాలల హాస్టల్స్ వంటకాలలో వినియోగించేలా చూడాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, వసతి గృహాల్లో, ప్రభుత్వ పాఠశాలలో వినియోగించేందుకు సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ఉల్లి పంట కారణంగా ఇబ్బంది పడుతున్న రైతులకు మనమందరం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, మార్కెటింగ్ ఏడి కె.సునీల్ కుమార్, తహశీల్దార్ ఎం.సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, ఉల్లి మార్కెట్ హోల్ సేల్ వ్యాపారస్తులు, తదితరులు ఉన్నారు.



# గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

మహానంది,సెప్టెంబర్ 01 పల్లె వెలుగు – గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు.సోమవారం మహానంది సమీపం లోని చెంచు లక్ష్మీ గూడెంను సందర్శించారు.గూడెంలోని వృద్ధులకు,వికలాంగులకు ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ ను అందజేశారు.అనంతరం గూడెంలో కలియతిరిగి వారి సమస్యలపై ఆరా తీశారు.వారు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూముల గురించి,నివాస స్థలాల గురించి నేరుగా గిరిజనులతో మాట్లాడారు.తాగునీటి సమస్యపై ఆరా తీశారు.ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ అటవీ అధికారుల నుండి అడుగడుగునా సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.గూడెంలో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు చేపడతామని హామీ నిచ్చారు.గూడెంలో ఉన్న తమ భర్తలు,యువకులు వ్యసనాలకు దూరంగా వుండారని గిజన మహిళలు తెలపడంతో ఆనందం వ్యక్తం చేశారు.పిల్లలను బాగా చదివించాలని తెలిపారు.చెంచు యువకులతో విల్లంబు వదులుతూ సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో కేసి కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,తహశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఏఓ నాగేశ్వర రెడ్డి,విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి,మహానంది మండల టీడీపీ అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ నరాల మౌళీశ్వర రెడ్డి, టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు, తిమ్మాపురం సొసైటీ చైర్మన్ నూలు వెంకటరంగయ్య,మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున,తెలుగు యువత అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,వెంకట రాజా, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య

## పంటల కోసం రూ.15 లక్షల వరకు అప్పులు

## 5 ఏళ్ళుగా దిగుబడి రాని పంటలు

## అప్పులు ఎలా తీర్చాలో ఆవేదనతో ఆత్మహత్య

## కోనేటమ్మపల్లె గ్రామంలో విషాదం



నందికొట్కూరు సెప్టెంబర్ 01, (పల్లె వెలుగు నందికొట్కూరు మండల పరిధిలోని కొనేటమ్మ పల్లె గ్రామంలో అప్పుల బాధ తాళలేక కాటం సుధాకర్ అనే రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కాటం సుధాకర్ అనే వ్యక్తి 2020 నుండి దాదాపు 6 ఎకరాలు పొలాన్ని కౌలుకు తీసుకొని జీవనం కొనసాగుస్తున్నారు. గత 5 ఏళ్ళుగా పంటల సాగు కోసం బ్యాంకు, తెలిసిన బంధువులు, స్నేహితులు, గ్రామస్తుల వద్ద దాదాపు రూ.15 లక్షల మేర అప్పులు చేసినట్లు తెలిపారు. అయితే గత 5 సంవత్సరాలుగా వేసుకున్న పంటలు దిగుబడి రాక తెచ్చిన అప్పులు ప్రతి ఏడాది పెరుగుతూ వచ్చయని భార్య నీలమ్మా పేర్కొంది. అయితే ప్రతి రోజు సుధాకర్ తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని భార్యతో ఆవేదనకు గురయ్యేవారని తెలిపింది. అయితే శనివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. అయితే భార్య ,కుమారుడు చూడగా వాంతులు చేసుకుంటుండగా కుటుంబ సభ్యులు చేసి వెంటనే 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే సోమవారం మధ్యాహ్నం కొలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బ్రాహ్మణ కొట్కూరు పోలీసులు తెలిపారు.

# మాజీ సీఎం వైయస్ జగన్ మర్యాదపూర్వకముగా కలిసిన సింగాల బ్రదర్- యువత సమస్యలపై చర్చ



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 1 పల్లె వెలుగు వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని సింగాల బ్రదర్స్ మర్యాదపూర్వకంగా కలిసి యువత సమస్యలపై చర్చించారు.బద్వేల్ నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ సింగాల శేఖర్ బాబు నిరుద్యోగ యువత పరిస్థితిని ప్రస్తావించగా, వైస్ జగన్ “మన ప్రభుత్వం తిరిగి వస్తే ఎటువంటి యువకుడు నిరుద్యోగిగా ఉండకుండా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ప్రతి యువకుడి భవిష్యత్తు బలపరిచే విధానాలు అమలు చేస్తాం” అని హామీ ఇచ్చారు.అలాగే, రాష్ట్ర అభివృద్ధిలో యువతే ప్రధాన శక్తి అని గుర్తు చేసిన జగన్ గారు, వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైఎస్ఆర్సీపీకి విజయం కట్టబెట్టడం ఖాయమని నమ్మకంగా పేర్కొన్నారు. సింగాల బ్రదర్స్ మాట్లాడుతూ %-- % “యువత సమస్యలను జగన్ కి నేరుగా వివరించే అవకాశం దక్కడం మాకు గర్వకారణం. వైఎస్ఆర్సీపీ తిరిగి అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబం, ప్రతి యువకుడికి అండగా నిలుస్తుందనే విశ్వాసం కలిగింది” అని తెలిపారు.

# ఈనెల 7న చంద్రగ్రహణం సందర్భంగా మహానంది ఆలయం మూసివేత

మహానంది సెప్టెంబర్ 1 పల్లె వెలుగు – మహానంది దేవస్థానం ఈనెల 7వ తేదీన రాహుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1.30 కి మూసి వేయడం జరుగుతుందని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ,వేదపండితులు రవిశంకర్ అవధాని పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మహానంది ఆలయం చంద్రగ్రహణం సందర్భంగా 7వ తేదీ మూసి వేయడం జరుగుతుందని,తిరిగి 8,వ తేది తెల్లవారుజామున 4 గంటలకు తెరిచి ఆలయ శుద్ధి చేసి సంప్రోక్షణలు, ప్రాతఃకాల ఆరాధనలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం 6.30 గంటల నుంచి భక్తులకు యథావిధిగా దర్శనాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ విషయాన్ని భక్తులు గమనించాలన్నారు.

# నారాయణపురం, బండి ఆత్మకూరులలో మలేరియా అధికారుల సుడిగాలి పర్యటన



## పారిశుద్ధ లోపం వల్లనే వ్యాధులు

బండి ఆత్మకూరు (పల్లె వెలుగు సెప్టెంబర్ 1 : గ్రామాలలో పారిశుధ్య లోపం కారణంగానే వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయన్న విషయాన్ని జిల్లా అధికారులు గుర్తించారు. సోమవారం జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు, సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సంబంధిత వైద్యులు భావన రెడ్డి సబితలతో మాట్లాడారు. తర్వాత బండి ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో ఆకుల శివక ృష? కు సంబంధించిన ఇంటిని పరిశీలించారు. తిరుపతి రుయా ఆస్పత్రికి వెళ్లి పిల్లలకు ఎలాంటి పరీక్షలు చేయించుకున్నారు అన్న విషయం గురించి జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు వాకబు చేశారు. ఆ ప్రాంతంలో డ్రమ్ములలో నిలువ ఉంచిన నీటిని ఆయన పరిశీలించారు. అదే ప్రాంతంలో పురాతనమైన బావిని కూడా ఆయన పరిశీలించారు. రెండు రోజుల క్రితమే ఈ బావిలో వేస్ట్ ఆయిల్ ను చల్లించడం జరిగిందని మలేరియా ఆరోగ్య కార్యకర్త చక్రధర్ డీఎంఓ కు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జిల్లా మలేరియా అధికారుల వెంట ఎంపీహెచ్ ఈవో రవికుమార్ తదితరులు ఉన్నారు.

**నారాయణపురం పి హెచ్ సి ని సందర్శించిన మలేరియా అధికారి** జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు సోమవారం మధ్యాహ్నం గిరిజన ప్రాంతంలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయా లేదా నమోదు అవుతూ ఉంటే ఎన్ని చూశారు ఓపి లిస్టులో ఎంతమందికి జ్వరాలు వస్తున్నాయి అన్న విషయాలను గురించి రికార్డులను తనిఖీ చేశారు. గత నెలలో మెడికల్ క్యాంపులు ఎక్కడెక్కడ నిర్వహించారు అన్న విషయాలపై వైద్యాధికారి దినేష్ ను మలేరియా అధికారి చంద్రశేఖర రావు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎఫ్ డి పి ప్రోగ్రాం లో వైద్యాధికారి కూడా పాల్గొంటున్నారా లేదా అన్న విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ డి పి ప్రోగ్రాం లో వైద్యాధి కారి కూడా పాల్గొనాలని సూచించారు. పోగ్రామ్ లో



పాల్గొంటే ఆస్పత్రి నిర్వహణ ఇబ్బందిగా ఉంటుందని వైద్యాధికారి దినేష్ మలేరియా ఆఫీసర్ కు వివరించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని డిఎమ్ఓ సూచించారు. ప్రతిరోజు వైద్య సిబ్బంది గ్రామాలలో ఇంటింటా తిరిగి ప్రజలు వ్యాధులకు గురైన విషయాలను గుర్తించి వెంటనే వైద్య సహాయక చర్యలు చేపట్టాలని డి ఎం ఓ సిబ్బందిని ఆదేశించారు. గ్రామాలలో వ్యాధులు వ్యాప్తి చెందేందుకు పారిశుద్ధ్య లోపం వల్లే అన్న విషయం తాము గుర్తించడం జరిగిందని విషయంపై పంచాయతీ అధికారంతో చర్చించడం జరుగుతుందని డిఎంఓ చంద్రశేఖర రావు పేర్కొన్నారు.

# ఏకగ్రీవంగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలు



శిరివెళ్ల సెప్టెంబర్ 1 : (నంది పత్రిక) ఉమ్మడి కర్నూలు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు బి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రెసిడెంట్ గా ఎస్ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ బిపి రంగస్వామి, సెక్రటరీగా ఏ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీగా ఎస్ హమీద్ ,ఉమెన్ సెక్రటరీగా ఏ అరుణకుమారి, ట్రెజరీ గా టీ మధు స్వామి ఆర్గనైజింగ్ సెక్రటరీగా వై రత్నాకర్, ఈసీ మెంబర్లుగా పి బషీర్, ఎం రవి ప్రకాష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.ఈ సందరరేగా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వై.రత్నాకర్ గారిని కళాశాల బ ృందం మరియు మిత్రులు సన్నిహితులు శ్రేయోభిలాషులు ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.



**పెన్షన్ అనేది బిక్ష కాదు- అది ఉద్యోగుల హక్కు.**
**2004 సెప్టెంబర్ 1 నుండి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సిపిఎస్ అమలు చేస్తున్న ప్రభుత్వాలు.**
**ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ లు మాత్రం ఎన్ని పెన్షన్లైనా తీసుకోవచ్చా..**
**ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని మరిచిన సీఎం.**
**తక్షణమే సిపిఎస్ ని రద్దు చేయాలని డిమాండ్.**
**తెలంగాణ ప్రోగ్రోసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్.**

కేసముద్రం, సెప్టెంబర్ 01((పల్లె వెలుగు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వలన సుమారు 35 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం ఆర్థిక భద్రత, భరోసా కరువైందని, వారి భావి జీవితం గందరగోళంగా, అయోమయంగా మారిందని, కావున ప్రభుత్వం దీనిని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం సందరరేగా కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేత ృత్వంలో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో, ప్రధాన కార్యదర్శి నరసింహా రాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో, కల్వల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం 2004 సెప్టెంబర్ ఒకటి తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వర్తిస్తుందన్నారు. ప్రతినెలా ఉద్యోగి తన జీతంలో 10 శాతం ఇవ్వగా అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా జమ చేస్తుందని, ఈ నిధులను పెన్షన్ ఫండ్ మేనేజర్లు షేర్లు, బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు వంటి పెట్టుబడుల్లో వినియోగిస్తారని, ఇలా ఉద్యోగి, ప్రభుత్వం కలిపి పెట్టిన పెట్టుబడులపై వచ్చే లాభం ఆధారంగా ఉద్యోగులకు పెన్షన్ ఇస్తారని, కానీ ఇది గ్యారెంటీ కాదని వివరించారు. మార్కెట్ పరిస్థితులపై ఆధారపడటం వలన రిటైర్మెంట్ తర్వాత తగినంత పెన్షన్ రాకపోవచ్చన్నారు. అదే పాత పెన్షన్ విధానంలో రిటైర్మెంట్ అనంతరం ఉద్యోగికి చివరి వేతనం ఆధారంగా జీవితాంతం గ్యారెంటీ పెన్షన్ లభిస్తుందన్నారు. పెన్షన్ మొత్తంపై గ్యారెంటీ లేకపోవడం వల్ల ఆర్థిక భరోసా లేక ఉద్యోగులు అభద్రతా భావంలోకి



నెట్టి వేయబడుతున్నారని, వారి భవిష్యత్తు గందరగోళంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ చట్ట సభలకు ఐదేళ్ల కాల పరిమితితో ఎన్నుకోబడుతున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీలకు మాత్రం ఎన్ని పదవులు అలంకరిస్తే అన్ని పెన్షన్లు కల్పించడం ఏంటని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజా ప్రతినిధులకేమో ఐదేళ్ల కాలపరిమితికే పెన్షన్ కావాలి, కానీ 30 సంవత్సరాలు సేవ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు మాత్రం పాత పెన్షన్ అవసరం లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు అని ఉదాటించారు. ఇప్పటికైనా గత ఎన్నికలలో ప్రతిపక్ష నాయకుని హోదాలో సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం తానే ముఖ్యమంత్రి అయినందున తక్షణమే సిపిఎస్ రద్దుకై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహా రాజు, కార్యదర్శి వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, మోహన్ క ృష్ణ అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, భూక్య శ్రీను, సురేష్ కుమార్, బి విజయ్, కళ్లెం వీరారెడ్డి, స్వరూప, ఏ.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




# కేసముద్రం విలేజ్ మున్నూరు కాపు నూతన కమిటీ ఎన్నిక.

## అధ్యక్షుడిగా కముటం శ్రీరంగం ఏకగ్రీవం





కేసముద్రం, సెప్టెంబర్ 01((పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ మున్నూరు కాపు కుల నూతన అధ్యక్షుడిగా కముటం శ్రీరంగం ఎన్నికయ్యారు. సోమవారం మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కముటం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చిట్ల సంపత్, గుండు దామోదర్, ప్రధాన కార్యదర్శిగా గుండు గోపాల్, సహాయ కాయదర్శిగా మాసాడి అశోక్, కోశాధికారిగా ఆకుతోట శివక ృష? లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లక్కాకుల నర్సయ్య, కముటం స్వామి, మాసాడి శ్రీను, కముటం పెద్ద స్వామి, కముటం శ్రీధర్, కముటం శ్యామ్ కుమార్, ఉప్పునూతుల రమేష్, కముటం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నరకాన్ని తలపిస్తున్న మున్సిపాలిటీ రోడ్లు.

## మరమ్మత్తులు చేయాలంటూ ఎంఎల్ఏ కు బహిరంగ లేఖ



కేసముద్రం, సెప్టెంబర్ 01((పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు నరకాన్ని తలపిస్తున్నాయని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్, సిపిఐ మండల నాయకులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో గుంతలమైన రోడ్ల వద్ద నిల్చొని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేకి బహిరంగ లేఖ వ్రాశారు. ఈ సందరరేగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పాటు చేశామని, మున్సిపాలిటీ అభివ ృద్ధికి వందల కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెబుతున్న మాటలు, మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవు అన్న చందంగా ఉన్నాయని విమర్శించారు. మున్సిపాలిటీగా ఏర్పడినప్పటికీ అభివ ృద్ధికి ఆమడ దూరంలో ఉండడం బాధాకరమన్నారు. రోడ్లు గుంతలుగా ఏర్పడడంతో వాహనదారులు, ప్రజలు నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల అభివ ృద్ధికి కేటాయించిన నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. గుంతల మయమైన రోడ్ల వలన చినుకు పడితే గుంతలన్నీ నీళ్లతో నిండడం వలన ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంతల మయమైన రోడ్ల వలన ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ప్రయాణికులు భయాందోళనల మధ్య ప్రయాణిస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్లను మరమ్మత్తు చేసి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, సామ సారయ్య, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు యూరియా తిప్పలు తీరే దారేది?

## రోడ్డుపై బైఠాయించి రైతన్నల రాస్తారోకో.

కేసముద్రం, సెప్టెంబర్ 01((పల్లె వెలుగు కేసముద్రంలో సోమవారం రైతులు యూరియా కోసం రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించారు. ఆదివారం రాత్రి నుండి కేసముద్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల రైతు వేదిక ముందు యూరియా కూపన్ ల కోసం క్యూ లైన్ లో వేచి ఉన్నప్పటికీ, టోకెన్లు ఇవ్వకపోవడంతో నిరసనగా కేసముద్రం పోలీస్ స్టేషన్ ఎదుట కేసముద్రం నుండి వరంగల్ కి వెళ్లే రహదారిపై రైతులు బైటాయించి రైతులు ఆందోళనకు దిగారు. ఈ రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పంటలు సాగు చేసి యూరియా వేయకపోవడంతో పంటలు దేనికి పనికి రాకుండా పోతున్నాయని, దాదాపు నెల రోజులకు పైగా యూరియా కోసం అకాల వర్షాలకు తడిసి ముద్దయి ఎన్నో ఇబ్బందులు భరిస్తూ యూరియా టోకెన్ల కోసం లైన్ లలో నిల్చున్నా లాభం లేకుండా పోతుందని, ఒక్క యూరియా బస్తా కోసం పూటల తరబడి అన్నం తినకుండా రైతన్నలు, మహిళా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా అధికార యంత్రాంగం యూరియాను కావలసినంత అందజేసి యూరియా కోసం రైతన్నలు పడే తిప్పల నుండి రైతాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.



# ప్రదోషకాల సమయం ఏమిటి?

మంత్రాలయం సెప్టెంబర్ 01 (పల్లె వెలుగు ప్రతినిధి) సూర్యాస్తమయం తర్వాత రెండు గంటలు ఉండే సమయాన్ని ప్రదోషకాలం అని చెప్తారు సూర్యాస్తమ సమయంతర్వాత మూడు గడియల కాలాన్ని ప్రామాణికంగా తీసుకుంటారు అనగా గంటా 12 నిమిషాలు.ప్రదోషకాలం రాత్రికి ఆరంభ సమయంగా పరిగణిస్తారు దీనిని పూజ భగవంతునికి దగ్గరగా చేసే సమయంగా భావిస్తారు. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు అర్ధనారీశ్వర రూపంలో ఆనందతాండవం చేస్తాడని చిదంబర క్షేత్రంలో ప్రతిరోజు జరుగుతుందని ఆకార్యాన్ని చూడటానికి దేవతామూర్తులు అలాగే పతంజలి మహర్షి ఇలాచాలా మంది వస్తారు అని ప్రతీతే. అందువల్లే ఈసమయంలో మనయొక్క ఇష్ట దైవానికి సంబంధించిన స్తోత్రాలు పటించటం గాని పెద్దల కాలం నుంచి భజనలు ఆచార వ్యవ హారంగా పెట్టారు. ప్రదోష కాలంలో శివలింగాన్ని ఆవుపాలతో అభిషేకిస్తే దీరాయుస్సు కలుగుతుందని, అలాగే నెయ్యితో అభిషేకిస్తే మోక్షం కలుగుతుందని, గంధంతో అభిషేకిస్తే లక్ష్మీ కటాక్షానికి కొరుగుండదని, మన పురాణాలు చెప్పకనే చెబుతున్నాయి. ఇంకా దానిని సులభం చేస్తూ ఇలాంటి కార్తీక మాసాన్ని ఆచరణలో ఒక నెల పెట్టినా చాలు అంటూ మన బుద్ధిని ప్రేరణ చేస్తూ సులభ తరం చేశాయి. శుక్ల క ృష? పక్షాలలో వచ్చే త్రయోదశి నాడు సూర్య అస్తమయం తర్వాత రెండుగంటల 24 నిమిషాలు సమయంలో శివుని దర్శనం చేసుకోమని అలాంటి దర్శనం వలన నందిని తాకటం వలన జాతకంలో తెలియకబాధ పెడుతున్న ఘడియలుగా చెప్పుకోవచ్చు.

# కాకాణి బెయిలు షరతు సడలింపు

క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ వ్యవహారంలో పొదలకూరు పోలీసులు నమోదు చేసిన కేసులో కాకాణి గోవర్ధన్‌రెడ్డికి బెయిలు మంజూరు చేస్తూ విధించిన ఓ షరతును హైకోర్టు సడలించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ వ్యవహారంలో పొదలకూరు పోలీసులు నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరు చేస్తూ విధించిన షరతులను సవరించాలని కోరుతూ వైసీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైకోర్టులో అనుబంధ పిటిషన్ వేశారు. కాకాణి తరఫు సీనియర్ న్యాయవాది ఓ.మనోహర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ... ‘కేసు దర్యాప్తు ముగిసి, చార్జ్‌షీట్ దాఖలు చేసేవరకు నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించడానికి వీల్లేదని షరతు పెట్టారు. అలాగే దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేసేవరకు ప్రతి ఆదివారం దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని మరో షరతు విధించారు. రెండూ షరతులు పరస్పరం విరుద్ధంగా ఉన్నాయి. మరో వైపు పిటిషనర్‌పై వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో బెయిల్ మంజూరు చేస్తూ కోర్టులు షరతులు విధించాయి. ఆ కేసులలో కూడా దర్యాప్తు అధికారుల ముందు హాజరుకావాల్సి ఉంది. నెల్లూరు జిల్లాలో ప్రవేశించకూడదన్న షరతు కారణంగా దర్యాప్తు అధికారి ముందు హాజరుకాలేని పరిస్థితి ఉంది. కోర్టు విధించిన షరతును ఉల్లంఘించినట్లు అవుతుంది. ఓ కేసులో గూడూరు కోర్టు మూడు నెలలు లేదా చార్జ్‌షీట్ దాఖలు వరకు తమ పరిధిదాటి బయటకు వెళ్లడానికి వీల్లేదని ఆదేశాలు ఇచ్చింది. మరో 5 కేసుల్లో బీఎన్ఎస్ఎస్ 35(3)కింద పోలీసులు నోటీసులు ఇచ్చారు. దర్యాప్తు అధికారులు కోరినప్పుడు వారి ముందు హాజరుకావాల్సి ఉంది’ అని వివరించారు.

# కేసముద్రం మండల ఉత్తమ ఉపాధ్యాయులను ప్రకటించిన మండల విద్యాశాఖ.

కేసముద్రం, సెప్టెంబర్ 01((పల్లె వెలుగు : భారత మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాక ృష?న్ జయంతి సందరరేగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ఉత్తమ ఉపాధ్యాయులను, ఉద్యోగులను కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి ప్రకటించారు. ఉత్తమ ఉపాధ్యాయులు, ఉద్యోగులుగా ఎంపికైన వీరికి సెప్టెంబర్ 4న మధ్యాహ్నం 2 గంటలకు మండల కేంద్రంలోని వేడుకల మందిరంలో సన్మాన కార్యక్రమం ఉంటుందని, సన్మాన గ్రహీతలందరూ సకాలంలో హాజరు కావాలని ఎంఈఓ కోరారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా బందెల రాజు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కేసముద్రం స్టేషన్, బద్దెపురి అంజయ్య, స్కూల్ అసిస్టెంట్ పెనుగొండ హైస్కూల్, చీకటి వెంకట్రాం నర్సయ్య, స్కూల్ అసిస్టెంట్ కేసముద్రం విలేజ్ హైస్కూల్, గుంటి కుమార స్వామి, స్కూల్ అసిస్టెంట్ కేసముద్రం స్టేషన్, గుడిబోయిన గోపిక ృష?, స్కూల్ అసిస్టెంట్ తాళ్లపూసపల్లి హైస్కూల్, మాంకాలి యాకాంబరం, స్కూల్ అసిస్టెంట్ కల్వల హైస్కూల్, షేక్ మునీర్ అహ్మద్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం భవాని గడ్డ తండా, పోతుగంటి సరిత, ఎస్జీటీ ఎంపీయూపీఎస్ రంగాపురం, జె సువర?, ఎస్జీటీ ఎంపీపీఎస్ మాన్ సింగ్ తండా, జయ్యారపు స్వప్న, ఎస్జిటి ఎంపీపీఎస్ ఎస్టీ కాలనీ, తాళ్లపెల్లి రమేష్, ఎస్జీటీ ఎంపీపీఎస్ చైతన్య నగర్, కడుదుల శ్రీధర్, ఎస్జిటి ఎంపీపీఎస్ చంద్రు తండా, వెంకటగిరి, సింగారపు ఉపేందర్, ఎస్జీటీ ఎంపీపీఎస్ మాత ృతండా, శివంగారి సురేందర్, ఎస్జీటీ ఎంపీపీఎస్ ముత్యాలమ్మ తండా, మహమూద్ పట్నం, నలబోల రేవతి, ఎస్జిటి ఎంపీపీఎస్ దన్నసరి, బానోత్ హరికిషన్, ఎంపీపీఎస్ కాట్రపల్లి, అయిత ప్రణీత, ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్, సి.హెచ్ స్వరూప, ఎస్జీటీ ఎంపీపీఎస్ కల్వల, తమ్మె శ్రీనివాస్, ఎస్జిటి ఎంపీపీఎస్ క్యాంపు తండా, ఉత్తమ ఉద్యోగులుగా వెన్ను బిక్షపతి కంప్యూటర్ ఆపరేటర్, ఎం.ఆర్.సి కేసముద్రం, చీర మురళి, సిఆర్పి, ఉప్పరపల్లి కాంప్లెక్స్ లు ఎంపికయ్యారు.

# ప్రజలను మోసం చేసేవాళ్లే గొప్ప లీడర్లు: నితిన్ గడ్కరీ

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి రాజకీయాలపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసేవారినే గొప్ప నాయకులుగా పరిగణిస్తారని, తాను పనిచేసే రంగంలో మనసూర్తిగా నిజం మాట్లాడటం నిషిద్ధమని అన్నారు. నిర్మొహమాటంగా మాట్లాడతారనే పేరున్న గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. వివరాల్లోకి వెళితే, నాగ్‌పూర్‌లో ‘అఖిల భారత మహానుభావ పరిషత్తు’ నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించడానికి అడ్డదారులను ఎంచుకోవద్దని ప్రజలకు సూచించారు.


పల్లె వెలుగు

మంగళవారం 02-09 -2025

# గౌతమబుద్ధుని ఔదార్యం

మంత్రాలయం సెప్టెంబరు01 (పల్లె వెలుగు ప్రతినిధి) ఒకసారి గౌతమ బుద్ధుడు తన శిష్యులతో సమావేశమై కూర్చుని ఉండగా, చాలా కోపంతో ఒక వ్యక్తి వచ్చాడు.

అతను బుద్ధుడు తప్పు చేస్తున్నట్లుగా భావించేవాడు. కేవలం ప్రజలను ధ్యానం చేయమని చెప్తేనే, ప్రజలు పెద్దసంఖ్యలో అయన వైపుకు ఆకర్షించ బడుతున్నారు అని అనుకున్నాడు! అతను ఒక వ్యాపారవేత్త, అతని పిల్లలు వ్యాపారంలో ఎక్కువ డబ్బు ఆర్జించడంలో, మంచి జీవనోపాధిని పెంచుకోవడంలో నిమగ్నమై ఉండకుండా, బుద్ధుడితో ఎక్కువ సమయం గడుపుతున్నారని ఆందోళన పడ్డాడు. ఎప్పుడూ కళ్లు మూసుకుని కూర్చుని ఉండే వారి ప్రక్కన, రోజులో నాలుగు గంటల సమయం గడపడం పూర్తిగా వ ృధా అని భావించాడు. దీనితో కలత చెంది, విసిగిపోయి, నేను ఈవ్యక్తికి గుణపాఠం చెప్పాలి! అని అతను నిర?యించు కున్నాడు. మనసు నిండా కోపంతో బుద్ధుడి వైపు ధైర్యంగా నడిచాడు. బుద్ధుని దగ్గరికి రాగానే అతనిలోని ప్రతికూల ఆలోచనలన్నీ మాయమై పోయాయి, కానీ అతనిలోని కోపం మాత్రం చల్లారలేదు. కోపంతో ఊగిపోతున్నాడు కానీ మాట్లాడలేక పోతున్నాడు. తన భావోద్వేగాలను మాటల్లో చెప్పలేక బుద్ధుని ముఖంపై ఉమ్మివేసాడు. బుద్ధుడు బదులుగా నవ్వాడు. బుద్ధునితో పాటు కూర్చున్న శిష్యులకి ఆవ్యక్తిపై చాలా కోపం వచ్చింది. వారు అతని మీదకు దూకడానికి సిద్ధం అయ్యారు, కానీ బుద్ధుని ఎదురుగా వారు ఏమీ చేయలేక ఆగిపోయారు. బుద్ధుడితో ఎవరైనా అంత అవమానకరంగా ప్రవర్తించ గలరని వారు నమ్మలేక పోయారు! కానీ వారు ఏమీ అనలేకపోయారు. అతను చేసిన పనికి చుట్టూ ఉన్న వ్యక్తుల నుండి ఎటువంటి ప్రతిచర్య రాలేదు, పైగా బుద్ధుడు కూడా ప్రతిగా చిరునవ్వు నవ్వాడు అంతే. ఇంక అక్కడ అతను ఎక్కువసేపు ఉండలేడని గ్రహించాడు. ఇంక ఎక్కువ సమయం ఉంటే, బహుశా నేనే ప్రేలి పోతానేమో అని అనుకునివెళ్ళిపోయాడు. ఇంటికి తిరిగి వచ్చేసిన తర్వాత కూడా, తన మనస్సు నుండి గౌతమ బుద్ధుని చిరునవ్వుతో ఉన్న ముఖ చిత్రాన్ని చెరిపివేయలేక పోయాడు. తాను చేసినలాంటి అగౌరవమైన చర్యకు అసాధారణంగా స్పందించిన ఒక వ్యక్తిని తన జీవితంలో మొదటి సారికలుసుకున్నాడు. ఆరాత్రి అతనికి నిద్ర పట్టలేదు. అతని హ ృదయం పూర్తిగా పరివర్తన చెందింది. వణుకుతూ, కంపించి పోతున్నాడు,చుట్టూ ఉన్న ప్రపంచం మొత్తం కూలి పోతున్నట్లుగాభావించాడు. మరుసటి రోజు, వెళ్లి బుద్ధుని పాదాలపై పడి, "దయచేసి నన్ను క్షమించండి!నేనేం చేస్తున్నానో నాకుతెలియలేదు. అని వేడుకున్నాడు. దానికి బుద్ధుడు, నేను నిన్ను క్షమించలేను! అనిసమాధానం ఇచ్చాడు. అది విన్న శిష్యులు అందరూ అవాక్కయ్యారు. తన జీవితం అంతా, బుద్ధుడు చాలా దయాగుణంతో గడిపాడు. అందరినీ, వారి గతంతో సంబంధం లేకుండా ఆశ్రమంలోకి అంగీకరించాడు. ఇప్పుడు ఆవ్యాపారితో క్షమించలేనని చెబుతున్నాడా. అని అనుకున్నారు. బుద్ధుడు చుట్టుపక్కల చూసి, అందరూ ఆశ్చర్యపోయినట్లు గమనించాడు. బుద్ధుడు ఇలా వివరించాడు, మీరు ఏమీ చేయనప్పుడు నేను నిన్ను ఎందుకు క్షమించాలి? నేనునీప్రవర్తనను క్షమించ డానికి నువ్వు చేసిన తప్పేంటి?వ్యాపారవేత్త బదులిస్తూ, నిన్న నేను వచ్చి, కోపంతో మీ ముఖం మీద ఉమ్మివేసాను. ఆవ్యక్తిని నేనే అన్నాడు. గౌతమబుద్ధుడు, ఆ వ్యక్తి ఇప్పుడు ఇక్కడలేడు, మీరు ఉమ్మి వేసిన వ్యక్తిని నేను ఎప్పుడైనా కలిస్తే, మిమ్మల్ని క్షమించమని చెబుతాను. అని అన్నాడు. నాకు ఆక్షణంలో అక్కడ ఉన్న వ్యక్తివి నీవు. నీవు అదుతే మైనవాడివి.నువ్వు ఏతప్పూ చేయలేదు. జీవితంలో ఒకవ్యక్తిని మనం నిజంగా ఎప్పుడు క్షమిస్తాం?నిజమైన క్షమాపణ అంటే ఎవరినైనా మనం క్షమించి నప్పుడు, ఆవ్యక్తి క్షమింప బడ్డాడని కూడా ఎవరికీతెలియ కూడదు. ఆవ్యక్తికి తాను చేసిన పనికి అపరాధ భావాన్ని కూడా కలిగించ కూడదు. అదే సరైనక్షమాపణ! మనం ఎవరినైనా క్షమించి, వారి తప్పులు వారికి గుర్తుచేస్తూ, వారికి ఎల్లవేళలా అపరాధ భావాన్ని కలిగిస్తే, నిజానికి, మనం వారిని ఇంకా క్షమించలేదని అర్థం. ఒక వ్యక్తికి తాను తప్పు చేసినట్లు గ్రహించడమే, ఆ వ్యక్తికి తగిన శిక్ష.



# పసుపు మనఆహారంలో ఒక భాగం.

## -పసుపులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి.



మంత్రాలయం సెప్టెంబర్01 పల్లె వెలుగు ప్రతినిధి) పసుపు మనఆహారంలో ఒక భాగమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందుకే పసుపును కచ్చితంగా ఆహారంలో భాగం అంటాం ప్రతి కూరలో కచ్చితంగా పసుపు వేయాల్సిందే. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే దెబ్బ తగిలిన వెంటనే పెద్దలు పసుపురాయమని సలహాలు ఇస్తుంటారు. ఇంతటి మేలు చేసే పసుపును రోజూ ఉదయం పరగడుపునే తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గోరువెచ్చని నీళ్లలో పసుపు కలుపుకొని తాగడంవల్ల అనేక దీరకాలిక ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో ఈనీటినితీసుకుంటే ఎంతో మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఇలా రోజు క్రమంతప్పకుండా తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు దూరంమౌతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ఇట్టే కరిగి పోతుంది. దీంతో శరీరంలో రక్తప్రసరణ మెరుగౌతుంది. పసుపు నీరును క్రమం తప్పకుండా తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్‌ను సులభంగా శుభ్రపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందులో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్ అంశాలు రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని నిపుణులు అంటున్నారు. కాబట్టి రోజు ఈనీటిని తీసుకుంటే వైరస్‌లు, ఇనాక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో పసుపు నీటిని తీసుకోవడం వల్ల జీర?వ్యవస్థ మెరుగౌతుంది. జీర?సంబంధిత సమస్యలన్నీ బలదూర్ అవుతాయి. ముఖ్యంగా గ్యాస్, అజీర?ం, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యలు దూరమౌతాయి. పేగు ఆరోగ్యాన్ని కాపాడడంలో ఉపయోగపడుతుంది. ఊబ కాయంతో ఇబ్బంది పడేవారు కూడా పసుపునీటిని తాగితే మేలు జరుగుతుంది. దీంతో శరీరంలో మెటబాలిక్ రేటు పెరిగి వేగంగా బరువు తగ్గడంలో ఉపయోగ పడుతుందని అనుభవజ్ఞులు పేర్కొనడం గమనార్హం.



# ఏనుగు అంత హానికరమైన జంతువు కాదు.

## -సింహంహానికరమైన జంతువు

మంత్రాలయం సెప్టెంబరు01 అడవి జంతువులలో ఏనుగు ఎక్కువ హానికరం కాదు.తిరుమలలో వందల, వేల జనాల మధ్య మావటీలు ఏనుగును తీసుకు వెళ్తారు. ఏనుగు ఒక కిలోమీటర్ నడవడానికి గంట తీసుకుంటుంది. ఏనుగులను రెచ్చగొడితే తప్ప చంపడానికి ప్రయత్నించవు. సింహం చాలా హానికరమైన జంతువు. 80 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో పరిగెట్టగలదు, 150%--%200 కేజీల కంటే ఎక్కువ బరువు ఉంటుంది . సింహానికి జాలి, దయ అటువంటివి ఏమి తెలియదు రోజు తిండిపెట్టే వాడిని కూడా చంపి తినేస్తుంది . సింహాన్ని చంపడం చాలా కష్టం . కొన్ని జంతువులే సింహాన్ని చంపగలవు అది కూడా చాలా కష్టపడి ఏనుగు నుంచి తప్పించు కోవడం కొంతవరకు సులభమే ఎందుకంటే ఏనుగులు చాలా నెమ్మదిగా నడుస్తాయి. కొంత వేగంగా పరిగెడితే ఏనుగునుంచి చాలా సులభంగా ఎవరైనా



తప్పించుకోగలరు. ఏనుగు అసలు క్రూర జంతువు కాదు, హానికర మైనది అసలే కాదు. జనాల ముందు ఇలా రోడ్లమీద చూడరు . కాబట్టి ఏనుగు అసలు క్రూరజంతువే కాదు . అలాంటప్పుడు ఇంక అడవికి రాజు అని ఎలా అంటారు. కాబట్టి ఏనుగును అడవి రాజు అనడానికి అసలు అవకాశమే లేదు. సింహాన్ని అడవి రాజు అన్నది మానవులే . కాబట్టి అది ఒక వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే . సింహాల కంటే పులులు ఇంకాహానికరమైనవి చిరుతపులి 120 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టగలదు. సింహం కంటే వేగంగా. మామూలు పులుల సింహాల కంటే ఎక్కువ తెలివైనవి, హానికరమైనవి, భయంకరమైనవి పులిలు కూడా సింహం లాగా ఏ జంతువులకు భయపడవు కానీ నిప్పుకి మాత్రం కొంత వరకు భయపడతాయి. పులివాటి కంటేపెద్దవైన జంతువులను ఏనుగు వంటి జంతువులను చంపదు కానీ సింహాలలా కావు ఏజంతువునైనా చంపేస్తాయి. ఇటువంటి కొన్ని కారణాల వల్ల సింహాన్ని పులి కన్నా ఎక్కువగా అడవికి రాజు అని అంటారు ఏమో బహుశా. సింహాన్ని చూడడానికి పులి కంటే ఎక్కువగా భయంకరంగా ఉంటాయి అది కూడా ఒక కారణం అయి ఉండవచ్చు. ఇది కేవలం ఒక వ్యక్తిగత అభిప్రాయం అది కూడా మన పూర్వీకులు చెప్పినది కాబట్టి ఎందుకని స్పష్టంగా చెప్పలేం.

# మహిళల కోసం ఎన్నో పథకాలను అమలు చేసింది టిడిపి ప్రభుత్వమే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**సీఎం గా చంద్రబాబు ప్రమాణం చేసి 30 సంవత్సరాల అయిన సందరమీుగా ఆళ్లగడ్డ ప్రజల కోసం ఒక టోల్ ఫ్రీ నెంబర్ 9993339350**

**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ - భూమా కుటుంబం జీవితమంతా ప్రజల కోసమే అంకితం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**






ఆళ్లగడ్డ ప్రతినిధిసెప్టంబర్ 01పల్లె వెలుగు మహిళల కోసం ఎన్నో పథకాలను తెచ్చి ఆలు చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. సోమవారం స్త్రీ శక్తీ కార్యక్రమం లో భాగంగా స్థానిక ఆర్ టి సి బస్టాండ్ నుండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ నిర్వహించి, మహిళందరితో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ సి ఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం మహిళలందరికీ తల్లికి వందనం, ఉచిత బస్సు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఇలా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వంలో మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారని, పెరిగిన ధరలతో ఇబ్బందులకు గురయ్యారని విమర్శించారు. మన ప్రభుత్వం అలా కాదని ప్రతి ఒక్కరూ అభివ ృద్ధి చెందేలా సి ఎం చంద్రబాబు నాయుడు చూసు కుంటారన్నారు. ఆళ్లగడ్డ లో డ్వాక్రా మహిళలు మన ప్రభుత్వం వచ్చాక ఎంతో ఉపాధి పొందుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు పొదుపు లక్ష్మి మహిళల డబ్బు తీసుకొని హైదరాబాదు లో ఇల్లు కట్టుకున్నారని ఆరోపించారు. త్వరలోనే ఆళ్లగడ్డ కు ఎక్కువ పరిశ్రమలు తెప్పించి ప్రతి ఒక కుటుంబానికి నెలకు యాభై వేల రూపాయలు సంపాదించుకునేలా చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆళ్లగడ్డలో చాలామంది ప్రజలు తమ సమస్యలు చెప్పుకోలేకపోతున్నారని అందుకోసమని నేను, సి ఎం చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణం చేసి 30 సంవత్సరాలు 4 సార్లు సీఎంఅయిన సందరరేగా ఆళ్లగడ్డ ప్రజల కోసం నేడు ఒక టోల్ ఫ్రీ నెంబర్ లాంచ్ చేయడం జరుగుతుందని, ఏ సమస్య వచ్చినా 9993339350 ఈ నంబర్ కీ కాల్ చేస్తే ప్రతి ఒక్కరికి పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఈ నెంబర్ ఈనెల 4వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని ఆమె తెలిపారు. భూమా కుటుంబం జీవితమంతా ప్రజల కోసమే అంకితమని గతంలో మా నాన్న భూమా నాగిరెడ్డి మా పెదనాన్న భూమా శేఖర్ రెడ్డి మా అమ్మ శోభ నాగిరెడ్డి అందరూ ప్రజల కోసం పనిచేశారని ఇప్పుడు మేము చేస్తున్నామని రాబోయే రోజుల్లో కూడా మా కుటుంబమంతా మీకోసం పనిచేస్తారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు,ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, పడకండ్ల సుధాకర్ రెడ్డి,సిద్ధం రెడ్డి, జాఫర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి, నరసయ్య,ఎస్సైలు నగీన, జయప్ప, టిడిపి నాయకులుఅధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ ఇన్నర్ విల్ సేవా కార్యక్రమాలు అమోఘం



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 1 పల్లె వెలుగు రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో సోమవారం నాడు పట్టణంలోని స్కూలు నందు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక సుమారుగా 60 మంది ఉపాధ్యాయులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ చదరిక మాట్లాడుతూ పని ఒత్తిడి వల్ల ఎక్కువగా కంటితో చదవడం రాయడం ఉండడం వలన కంటి సమస్యలు ఇటీవల ఎక్కువగా వస్తున్నాయని తగు జాగ్రత్తలు తీసుకొని కంటి వైద్యులను సంప్రదించి వారి సలహాలను సూచనలను పాటించాలని డాక్టర్ చంద్రిక కోరారు. ఈ సందరరేగా విశ్రాంతి ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ సేవలో ముందుందని ఆళ్లగడ్డలోని రోటరీ క్లబ్ మరియు ఇన్నర్ విల్ క్లబ్బు సేవా కార్యక్రమాలలో నిర్విరామంగా పనిచేస్తుం దన్నారు.ప్రముఖ పారిశ్రామికవేత్త రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు టీఎంసీ వేణుగోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తప్పనిసరిగా కంటి వైద్యులు చెప్పిన సలహాలు సూచనలు పాటించాలని ఆయన అన్నారు. ఇన్నర్ విల్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర నాగు కవిత, బైసాని ఉమామహేశ్వరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సహకారంతో ఇన్నర్ విల్ సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగానే ఉపాధ్యాయులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు, మరిన్ని సేవా కార్యక్రమాలలో ఇన్నర్ వీల్ ముందుంటుందని, వారు తెలిపారు. ప్రజ్ఞా స్కూల్ కరస్పాండెంట్ సుజాత మాట్లాడుతూ ఇన్నర్ విల్ స్థాపించడం మంచి పరిణామం అని మహిళలు కూడా అన్ని రంగాలలో సేవా కార్యక్రమాలలో ముందుంటామని ఇన్నర్ విల్ క్లబ్ వారు చేసి చూపిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి సత్యనారాయణ, బైసాని రవి ప్రకాష్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ రోటరీ క్లబ్ స్థాపించినప్పటి నుండి అన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి ఆదర అభిమానులను సంపాదించుకుందని రోటరీ క్లబ్బు పెద్దల సహకారంతో సూచనలతో మరిన్ని సేవా కార్యక్రమాలలో రోటరీ క్లబ్ ముందడుగు వేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలోగాయత్రి దేవి, హేమా,సరోజ, గీతా,స్వర? అనురాధ, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

**ప్రజావాణికి 50 ఫిర్యాదులు.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 01( పల్లె వెలుగు ) ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 50 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షణ?ంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు రాగా అత్యధికంగా గ ృహ నిర్మాణ శాఖకు 09, భూ సమస్యలు 08, ఉపాధి కల్పనకు 05, పెన్షన్ 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ

గోదావరి పరివాహక మండలాలైన వాజేడు, వెంకటాపురం, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల పరిధిలోని గ్రామాల అధికారులు, ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఉద ృతంగా పారుతున్న గోదావరి కారణంగా ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, ఈ నెల 6 తేదీ వరకు జిల్లా లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా లో చెరువులు, కుంటల వద్దకు ప్రజలు పశువులను మేతకు తీసుకుపోవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని, ప్రవహిస్తున్న నీటిలో ఈత కొట్టరాదని అన్నారు. జిల్లాలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. వర్షాకాలం, వరదల ద ృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com